ANDHRA JYOTI, Vijayawada Regd. No. 373 ★★★ Telephone : 7343

శ్రీ అంబికా బ్రాండ్ బ్లూ బిల్ కాఫీ పౌడరునే వాడండి
శ్రేష్ఠమైన ఫోన్ నం 715
మాన్యువల్ క్యూరర్సు
శ్రీ అంబికా కాఫీ & జనరల్ స్టోర్సు
గవర్నరుపేట, బీసెంటురోడ్డు, విజయవాడ 2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

For ROLLING SHUTTERS
Ring up 707
RABINDRANATH SINGH & Co.
రబీంద్రనాథ్ సింగ్ & కంపెనీ
బ్రుకాశారిరోడ్డు, విజయవాడ-2.
TARAKA. RSC. 102

120231

సంపుటి 3 :: సంచిక 193 | విజయవాడ, జనవరి 13, 1963 ఆదివారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

ప్రధాని నెహ్రూతో శ్రీ ఆలీ సబ్రీ ప్రాథమిక సంభాషణలు

కొలంబో సభ ప్రతిపాదనలను వివరించినట్టు అరబ్ రిపబ్లిక్ నాయకుని ప్రకటన

ఘనా, సింహళ ప్రతినిధి వర్గాల సమాలోచన

న్యూఢిల్లీ, జనవరి 12— అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ ఆలీ సబ్రీ నేటి ఉదయం ఇక్కడకు రాగానే ప్రధాని నెహ్రూను కలుసుకొని కొలంబో సభ ప్రతిపాదనల గురించి ఒక గంటసేపు చర్చలు జరిపారు.

ఇది అసలు చర్చలకు నాంది మాత్రమే నని శ్రీ సబ్రీ ఆ తర్వాత విలేకరులతో చెప్పారు.

ఆలీనరాజ్యాల ప్రతిపాదనల అంశాలను వివరించారా అని అడుగగా కొన్నింటిని వివరించినట్టు శ్రీసబ్రీ చెప్పారు. అయితే ఇవి ఏ రకమైనవన్న విషయాన్ని తాను చెప్పజాలనన్నారు.

ఆ తర్వాత ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ, ఈ వివరణలన్నింటిని సాకల్యంగా విన్న తర్వాత కొలంబో ప్రతిపాదనల విస్పష్ట స్వరూపాన్ని మనం వూహించుకొనగలమని తెలియజేశారు.

నేటి చర్చలలో అరబ్ రిపబ్లిక్ తరపున విదేశ వ్యవహారాల శాఖలో మంత్రి శ్రీ మన్సూర్ కెమెల్ మోర్తాజీ, ఇండియాలోని అరబ్ రిపబ్లిక్ రాయబారి శ్రీ ఎల్. ఫెకాలు భారత ప్రభుత్వం తరపున శ్రీమతి లక్ష్మీ మీనన్, శ్రీ ఆర్. కె. నెహ్రూ శ్రీ యం. జె. దేశాయ్‌లు పాల్గొన్నారు.

శ్రీ ఆలీసబ్రీ భారత విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యాలయం వద్దకు రాగానే శ్రీ ఆర్. కె. నెహ్రూ ఆయనకు స్వాగతమిచ్చి తోనికి తీసుకొని వెళ్ళారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఈ చర్చలు ఒంటి గంటకు ముగిశాయి.

ఇదిలావుండగా సింహళం, ఘనా ప్రతినిధివర్గాలు నేటిపునయం విదేశ వ్యవహారాల శాఖకు వచ్చిచైనా వ్యవహారాలకు సంబంధించిన అధికారులతో రెండుగంటలసేపు చర్చ జరిపారు.

చైనా దురాక్రమణ విషయంలో ఇండియా వైఖరిని దేశపటాలు, అధికార పత్రాల సహాయంతో ఈ చర్చలలో వంశీలన జరిపారు. సింహళమంత్రి శ్రీ ఫెలిక్స్ బండారనాయకే, ఘనా మంత్రి శ్రీ ఒఫోరీ యాటా భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని చారిత్రక విభాగంద్వారా రికార్డ్ డాక్టర్ ఎస్ గోపాల్, చైనీస్ విభాగం డైరెక్టర్ శ్రీ ఎన్. బి. మీనన్ ప్రభృతులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

చర్చలు ముగిసిన తర్వాత శ్రీమతి బండారనాయకే శ్రీ ఆలీసబ్రీ శ్రీ ఒఫోరీ యాటాలు అరబ్ రిపబ్లిక్ రాయబారి భవనంలో కలుసుకొన్నారు

సాయంకాలం 3-30 గంటలకు ప్రధాని నెహ్రూతో అన్ని ప్రతినిధి వర్గాలు జరిపే సంయుక్త సమావేశాన్ని గురించి వారు తమలో తాము చర్చించుకున్నారు.

శ్రీ ఆలీ సబ్రీ బొంబాయి రాక

తమ రాయబారం సఫలం కాగలదని అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఆశాభావం

బొంబాయి, జనవరి 12—అరబ్ రిపబ్లిక్ మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ ఆలీ సబ్రీ కయిరో నుంచి న్యూఢిల్లీ వెడుతూ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

చైనా-ఇండియా సరిహద్దు వివాదానికి పరిష్కార మార్గాన్ని అన్వేషించే నిమిత్తం ప్రధాని నెహ్రూతో సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే, ఘనా మంత్రి ఆఫోరీ - యాట్టాలు జరుపుకున్న చర్చలలో శ్రీ ఆలీ సబ్రీ పాల్గొంటారు.

కొలంబో సభ ప్రతిపాదనను వివరించి, ఇండియా చైనాల మధ్య చర్చలు జరగడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడమే తమ ఆశయమని శ్రీ ఆలీ సబ్రీ అన్నారు.

ఆఫ్రో-ఆసియన్ సమైక్యం, ఆసియన్ రాజ్యాల సుహృద్భావం బలపడడానికి తమ రాయబారం తోడ్పడగలదని తాము ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

చైనా-ఇండియా సరిహద్దు వివాదంలో ఎవరిది తప్పుఅన్న విషయాన్ని నిర్ణయించడం కొలంబో సభ ఉద్దేశ్యం కాదని, ఉభయ దేశాల మధ్య చర్చలు పునః ప్రారంభం కావడానికి అది కృషిచేస్తున్నదని ఆయన అన్నారు.

కొలంబో సభలో పాల్గొన్నవారు ఏదో ఒక పక్షాన చేరినట్టయితే చైనా-ఇండియా సరిహద్దు వివాదానికి శాంతియుత పరిష్కార మార్గాన్ని సాధించాలన్న లక్ష్యం నెరవేరదని ఆయన అన్నారు.

భారత భూభాగంపై చైనా దురాక్రమణ జరిపిందన్న విషయాన్ని సభవారు గుర్తించారా అని అడుగగా దీనిని పరిశీలించడం జరగలేదని, అయితే ఇటువంటి వివాదాలన్నీ శాంతియుతంగానే పరిష్కరించ బడాలని సభవారు ఉద్దేశ్య పడ్డారని శ్రీ ఆలీ సబ్రీ వివరించారు.

మహారాష్ట్ర మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ సేల్‌ఖాయ్ అబ్దుల్ కాదర్ ప్రభృతులు శ్రీ సబ్రీకి శాంతాక్రుజ్ విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

చైనాచే బ్రిటానియా విమానాల కొనుగోలు

లండన్, జనవరి 12, — బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్ వేస్ కార్పొరేషన్ నుంచి 14 బ్రిటానియా విమానాలను కొనుగోలు చేయడానికి చైనా సంప్రతి పులు జరుపుతున్నట్టు ఆ కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేశారు.

ఈ విమానాలను పరీక్షించడానికి చైనీస్ నిపుణులు బ్రిటన్ వస్తారని, వారికి కావలసిన సాంకేతిక సమాచారాన్ని పూర్తిగా అందజేశామని ఆయన చెప్పారు.

భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబా భావే బీహార్ రాష్ట్రం జిల్లా పాదయాత్ర సందర్భంలో జనవరి 11 వ తేదీన సూరి అనే చోటకు చేరుకున్నారు.

అజాగ్రతగా ఏ పని చేసినా అది మన శత్రువుకే లాభం!

పంజాబ్ పి. సి. సి. అధ్యక్ష పదవి

శ్రీ దర్బారా సింగ్ రాజీనామా

న్యూఢిల్లీ, జనవరి 12—పంజాబ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి శ్రీ దర్బారా సింగ్ ఇన్న రాజీనామా చేశారు.

కాంగ్రెస్‌వాది ఒకేసారి మంత్రి పదవిని, పి. సి. సి. అధ్యక్ష పదవిని నిర్వహించరాదన్న పార్టీ ఆదేశంపై ఈ రాజీనామా జరిగింది.

షోంబే ఎన్‌డోలా రాక

ఎన్‌డోలా (ఉత్తర రొడీషియా), జనవరి 12— కటాంగా నాయకుడు షోంబే నేడిక్కడకు వచ్చారు.

తాను ఎందుకు ఉత్తర రొడీషియా వచ్చినదీ తెలియజేయడానికి ఆయన నిరాకరించారు.

బ్రజావిల్ రేడియో వార్తల ఖండన

ఎలిజబెత్‌విల్‌లో ఇథియోపియన్ సైనికుల ప్రవర్తనలపై బ్రజవిల్ రేడియో చెసిన ఆరోపణలు సత్యదూరమయినవని సమితి ప్రతినిధి నేడు లియోపాల్డ్‌విల్‌లో చెప్పారు

కాంగోలో సమితి సైనికుల ఉనికిని గర్హించే నిమిత్తం ఆ రేడియో పై విధంగా ఆరోపించిందని ఆయన అన్నారు

"నాగార్జునసాగర్ కు ఎట్టి అవరోధం వుండదు"

ఆ విషయంలో తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకొనగలనని కేంద్రవ్యవసాయమంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 12—

కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు చాలా ముఖ్యమైనదని, దేశాభివృద్ధికి దోహదం చేస్తుందని, దాని నిర్మాణానికి ఎట్టి అవరోధం వుండబోదని స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టు వల్ల ఆంధ్రప్రదేశ్‌లో 36 లక్షల ఎకరాలకు నీరు లభ్యం కాగలదని ఆయన అన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని గురించి ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే వాస్తవ విషయాలు తెలుసుకుండా చెప్పినట్టు కాగలదని కూడా ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టి ఆటంకం కలగకుండా తాను వ్యక్తిగతంగా శ్రద్ధతీసుకొనగలనని కూడా డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ ఉద్ఘాటించారు.

వ్యవసాయోత్పత్తిని పెంచే ఏ ప్రాజెక్టు నిర్మాణాన్ని అయినా మనము ప్రోత్సహించవలసిన అవసరం వున్నదని ఆయన అన్నారు.

దేశం మొత్తంమీద మూడు ప్రధానమయిన పాల సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటిలో విజయవాడ పాల సరఫరా కేంద్రం ఒకటని కేంద్ర వ్యవసాయ మంత్రి తెలియజేశారు.

పట్టణ ప్రాంతాలకు వేడుగా 55 పాల సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

ఇంకా పడిగా అడు ప్రాథమిక పాల సరఫరా కేంద్రాలనుకూడా ఏర్పాటు చేస్తామని మంత్రి వివరించారు.

మొత్తం 64 ప్రాజెక్టుల వల్ల దేశంలో పాలకొరత చాలా వరకు తగ్గగలదని డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ అన్నారు.



నల్గొండజిల్లాలో సేకరించిన నాలుగు లక్షల రూపాయలను కలెక్టర్ ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి సమర్పిస్తున్నప్పటి చిత్రం

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం

అమెరికా, రష్యాల మధ్య న్యూయార్క్‌లో త్వరలో చర్చలు ప్రారంభం

—వాషింగ్టన్ వర్గాల వెల్లడి

వాషింగ్టన్, జనవరి 12—

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒడంబడిక విషయమై అమెరికా, రష్యాలు ఫిబ్రవరి 12 వ తేదీలోగా న్యూయార్క్‌లో రహస్య సంభాషణలు జరపవచ్చునని విశ్వసనీయవర్గాల వారు నిన్న యిక్కడ వెల్లడించారు.

మరొక అణ్వస్త్ర రాజ్యమైన బ్రిటన్ మాత్రం చర్చలలో ప్రత్యక్షంగా పాల్గొనబోదని అధికారవర్గాలవారు తెలియజేశారు

ఈ చర్చలను గురించి బ్రిటన్ ఎప్పటికప్పుడు అమెరికా ప్రతినిధులతో సంభాషణలు జరుపుతుందని కూడా ఆ వర్గాలవారు తెలియజేశారు.

ఈ సంభాషణలవల్ల అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యలపై ముఖ్యమైన కొత్త ప్రతిపాదనలు జరుగుతాయని భావించడం లేదనికూడా వారు వెల్లడించారు.

అయితే, ఈ సంభాషణలలో అణ్వస్త్ర నిషేధం ఒడంబడిక కుదరడానికి అవకాశాలు పెరిగినదీ, లేనిదీ నిర్ణయించుకొనడానికి అమెరికాకు సాధ్యపడుతుందన్న విశ్వాసాన్ని ఆ వర్గాలవారు వ్యక్తపరిచారు అవసరమని భావించిన పక్షంలో మరింత నిర్దుష్టమైన తర్పుకు తర్వాత బ్రిటన్‌ను అమెరికా ఆహ్వానిస్తుందనికూడా వారు తెలియజేశారు.

బ్రిటిష్ అణ్వాస్త్ర ప్రతికూల సంఘం

అధ్యక్షపదవికి లార్డ్ రస్సెల్ రాజీనామా

లండన్, జనవరి 12— బ్రిటిష్ అణ్వస్త్ర ప్రతికూల సంఘానికి చెందిన నేషనల్ కమిటీ అధ్యక్షపదవికి తాను రాజీనామా ఇచ్చినట్టు ప్రముఖ తత్వవేత్త లార్డ్ రస్సెల్ మొన్న ప్రకటించారు

ఆ కమిటి నిర్వహిస్తున్న కార్యకలాపాలకు భిన్నమైన పనిలో తాను నిమగ్నమై వున్నందున తాను ఆ పదవికి రాజీనామా ఇచ్చినట్టు ఆయన ఆ కమిటి కార్యదర్శికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

అయితే ఆయన చేస్తున్న కృషిని గురించి కాని, ఆ ప్రకటనను ఇంకా వివరించాలని కాని తాను వాంఛించడం లేదని లార్డ్ రస్సెల్ కార్యదర్శి తెలియజేశారు.

ఐరిష్ సిటీ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ హార్ సాహే సింగ్‌ను జనవరి 11 వ తేదీన అరెస్టు చేశారు.

జర్మనీ సమస్యపై అమెరికా, రష్యాల మధ్య అంగీకారం

అమెరికా విదేశాంగశాఖచే వార్తలు ఖండన

వాషింగ్టన్, జనవరి 12 — జర్మనీ సమస్యపై అమెరికా, రష్యాల మధ్య ఒక అంగీకారం కుదిరినట్టు వచ్చిన వార్తలను అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఖండించారు బెర్లిన్‌తో సహా జర్మనీ సమస్యపై రష్యాతో ఫలప్రదమైన సంప్రతింపులు జరిపే నిమిత్తం ఎట్టి ప్రాతిపదిక కానరాలేదని ఆయన అన్నారు.

జర్మనీ సమస్య విషయంలో నాలుగు అంశాలపై అమెరికా, రష్యాల మధ్య ఒక అంగీకారం కుదిరిందని పారిస్‌లో సోవియెట్ రాయబారిచేసిన ప్రకటనపై ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు.

"నాటో" లో త్వరలో విభేదాలు తప్పవు"

అమెరికా అధికారి సూచన

న్యూయార్క్కు, జనవరి 12 — ఉత్తర అట్లాంటిక్ రక్షణకూటం సభ్యదేశాల మధ్య ప్రస్తుతం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై తీవ్రవిభేదాలు త్వరలో పొడసూపగలవని అమెరికా ఉన్నతాధికారి సూచించారు.

యూరోపియన్ కామన్ మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశం, "నాటో" ఉమ్మడి అణ్వస్త్రదళం వంటి సమస్యలపై అభిప్రాయ భేదాలు కలుగవచ్చునని రాబర్ట్ మానింగ్ అన్నారు

బ్రిటన్‌కు, కామన్ మార్కెట్‌కు మధ్య దురదృష్టవశాత్తు చర్చలు విఫలమైతే, ఉత్తర అట్లాంటిక్ రాజ్యకూటంలో తీవ్ర సంక్షోభం నివారణకు గట్టి చర్యలను తీసికొనవలసి వుంటుందని, అలా కాకుండా ఈ చర్చలు ఫలవంతమైన పక్షంలో అమెరికా, కెనడా, జపాన్‌లు అంతరంగికంగా కొన్ని పర్దుబాట్లు జరుపుకొనవలసి వుంటుందని ఆయన చెప్పారు

ఇండో చైనాలోని ఫ్రెంచి సైనిక స్థావరం

లావోస్ ప్రభుత్వానికి బదిలీ చేయడానికి ఒప్పందం

లండన్, జనవరి 12— ఇండో చైనాలోని సెనోవద్ద గల ఫ్రెంచి సైనిక స్థావరాలను లావోస్ ప్రభుత్వానికి బదిలీ చేసే విషయమై ఉభయ ప్రభుత్వాల మధ్య ఒక ఒప్పందం కుదిరినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు.

లావోస్ సైనికులకు శిక్షణ గరిపే నిమిత్తం అక్కడ కొంతమంది ఫ్రెంచి సైనిక నిపుణులను వుండడానికి కూడా ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఈ ఒప్పందాన్ని అమలుజరిపే నిమిత్తం కొన్ని షరతులను రూపొందించుకొనడానికి ఉభయ ప్రభుత్వాలు త్వరలో చర్చలు జరుపుతాయి.

శీతల వాయువులవల్ల శ్రీనగర్‌లో ఇద్దరు మృతి

శ్రీనగర్, జనవరి 12 — గత పదిరోజులుగా ఇక్కడ అతిశీతల వాయువులు వీస్తున్నాయి.

ఈ శీతల పరిస్థితులమూలంగా ఇద్దరు మృతి జెందారు.

డల్ సరస్సునుంచి ప్రవహించే భుంటుకలో నీరు గడ్డ కట్టింది.

అహమ్మదాబాద్ జౌళిమిల్లుల కార్మికులు తమ నవంబర్ వేతనాలనుంచి 110 వేల రూపాయలను సైనిక నిధికి సమర్పించారు.

అయుధోత్పత్తి పెంపుదల

దేశ రక్షణకు అవసరమని శ్రీ చవాన్ వివరణ

కలకత్తా, జనవరి 12—చైనావారి ఉపసంహరణ తాత్కాలికమైనదే కావచ్చునని, అందుచేత వారు తిరిగి దాడిచేసిన పక్షంలో దానిని త్రిప్పికొట్టడానికి వీలుగా మనం సర్వసన్నద్ధం కావాలని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ మొన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇషాపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో మేర్పాటుచేసిన కార్మికుల సభలో శ్రీ చవాన్ మాట్లాడుతూ తాను ఇటీవల ఉత్తర బెంగాల్ ప్రాంతంలో పర్యటించిన సందర్భంలో దురాక్రమణదారులను తరిమివేయాలన్న దృఢ సంకల్పం అక్కడివారిలో ద్యోతకమైనట్టు తెలుసుకొన గలిగానని చెప్పారు.

ఆయుధోత్పత్తిని పెంపొందించడంలో ఈ ఫ్యాక్టరీ కార్మికులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తింపగలరని తాను ఆశిస్తున్నానన్నారు.

ఫ్యాక్టరీ కార్మికుల తరపున రక్షణ నిధి నిమిత్తం లక్షరూపాయల చెక్కును శ్రీ చవాన్‌కు సమర్పించారు.

మొజాంబిక్‌లోని భారతీయులు

స్వదేశానికి తీసుకురావడానికి ఇండియా ప్రభుత్వం ఏర్పాట్లు

మొంబాసా, జనవరి 12—మొజాంబిక్ నుంచి బహిష్కరించబడిన భారతీయులను తీసుకొనివెళ్ళే నిమిత్తం కొన్ని స్యాసింజర్ నౌకలను అద్దెకు తీసుకొనే విషయమై భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మొన్న ఇక్కడ తెలియవచ్చింది.

"కొలంబో ప్రతిపాదనల లక్ష్యం పరిమితం"

ఢిల్లీకి రాగానే ఆలీసబ్రీ ప్రకటన

అయితే, సరిహద్దు వివాద పరిష్కారానికి అవి తోడ్పడగలవని కయిరో ప్రతినిధి ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 12—

ఆరు అలీన రాజ్యాల కొలంబోసభ ప్రతిపాదనల లక్ష్యం పరిమితమైనప్పటికి, చైనా - ఇండియా సరిహద్దు వివాదాన్ని శాంతియుత సంప్రతింపులద్వారా పరిష్కరించుకొనడానికి ఇవి మార్గాన్ని సుగమం చేయగలవని తాను ఆశిస్తున్నానని అరబ్ రిపబ్లిక్ మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ ఆలీ సబ్రీ నేడిక్కడ చెప్పారు

కొలంబో ప్రతిపాదనల గురించి ఇక్కడ జరుగుతున్న చర్చలలో పాల్గొనడానికి శ్రీ ఆలీ సబ్రీ నేటి ఉదయం పది గంటలకు ఇక్కడకు వచ్చారు.

ప్రధాని నెహ్రూ, మంత్రివర్గ సభ్యులు, వివిధ సాంస్కృతిక, సాంఘిక సంస్థల ప్రతినిధులు ఆశేష ప్రజానీకం ఆయనకు పాలం విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు

శ్రీ సబ్రీ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేతో కలసి కొలంబో సభ ప్రతిపాదనలను గురించి భారత ప్రభుత్వానికి వివరించే కార్యాన్ని నిర్వహించడానికి ఇక్కడికి వచ్చినందుకు తనకెంతో సంతోషంగా వున్నదన్నారు

ఆలీన రాజ్యాల ప్రతిపాదనలవల్ల చైనా సుముఖత్వాన్ని చూపినందువల్ల నీనో - ఇండియన్ సరిహద్దు వివాదం పరిష్కారం పట్ల మీకుగల ఆశాభావం బలపడుతున్నదా అని అడుగగా, శ్రీమతి సిరిమావోను తానింకా కలసుకొని చర్చించలేదని, అందువల్ల చైనీయుల సుముఖత్వానికి సంబంధించిన వివరాలేవీ తనకు తెలియవని శ్రీ సబ్రీ సమాధాన మిచ్చారు.

చైనా సుముఖత్వం గురించి మీకు తెలిసిన దానినిబట్టి, పెకింగ్ సేనలు బలప్రయోగం ద్వారా ఆక్రమించుకొన్న ప్రాంతాలనుంచి ఉపసంహరించుకొనేటట్టు చేయగలమని మీరు ఆశిస్తున్నారా? అని మరొక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, ఇతర ప్రతినిధివర్గాలతోను భారత ప్రభుత్వంతోను చర్చించకముందే ఈ విషయాన్ని గురించి మాట్లాడడం తగదు అన్నారు.

దురాక్రమణ ద్వారా పొందిన భూభాగాన్ని స్వాధీన పరచుకొనడానికి ఎవరికీ అవకాశం లేదన్న మీ సూత్రాలకు ఈ ప్రతిపాదనలు అనుగుణంగా వున్నవా అని అడుగగా వివాదంలో చిక్కుకొన్న ఏ ఒక్క పక్షం గౌరవానికి భంగం కలుగని రీతిలో వివాదాలను శాంతియుతంగా సంప్రతించు కొనాలన్న బాండుంగ్ సూత్రాలకు ఈ ప్రతిపాదనలు అనుగుణంగా వున్నవని శ్రీ సబ్రీ చెప్పారు

చండీఘర్‌లో సిరిమావోకు పౌరసన్మానం సన్నాహాలు

చండీఘర్, జనవరి 12—సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావో జనవరి 14 వ తేదీనాడు ఇక్కడకు వచ్చినపుడు ఘనమైన పౌరసన్మానం జరుగుతుంది.

ఈ పౌరసన్మాన సభలో పాల్గొనడానికి వీలుగా ఆనాడు ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు మూడు గంటలసేపు సెలవు ఇస్తారు

పౌరసన్మానం తర్వాత సింహళం ప్రధాని భాక్రానంగల్ ప్రాజెక్టును సందర్శిస్తారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌తో ఘనా మంత్రి భేటి

న్యూఢిల్లీ, జనవరి 12—ఘనా న్యాయశాఖ మంత్రి శ్రీ ఒఫోరీ - యాటా నిన్న రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌ను కలసుకున్నారు.

సౌదీ అరేబియాకు పాకిస్తాన్ చే అయుధాల సరఫరా

శ్రీ ఆలీ సబ్రీ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 12—పాకిస్తాన్ భారీ ఎత్తున చిన్న తరగతి ఆయుధాలను, మందుగుండు సామగ్రిని సౌదీ అరేబియాకు సరఫరా చేసినట్టు తమకు సమాచారం అందినదని అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ ఆలీ సబ్రీ నేడిక్కడ చెప్పారు.

సౌదీ అరేబియా ఈ ఆయుధ సామగ్రిని ఎమెన్ విప్లవం అణచివేతకు ఉపయోగిస్తున్నదని ఆయన వెల్లడించారు.

సౌదీ అరేబియాకు పాకిస్తాన్ సప్లయి చేసిన ఆయుధాలు అమెరికానుంచి వచ్చినవా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈ విషయం తనకు తెలియదని చెప్పారు.

కరాచీకి కయిరో నిరసన

కయిరో, జనవరి 12—ఎమెన్ రిపబ్లిక్ సేనలపై పోరాటానికి వినియోగించే నిమిత్తం సౌదీ అరేబియాకు భారీ ఎత్తున సైనిక సామగ్రిని సరఫరా చేస్తున్నందుకుపాకిస్తాన్ ప్రభుత్వానికి అరబ్ రిపబ్లిక్ నిరసన తెలియజేసినట్టు ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

అది విద్రోహకార్య అని అరబ్ రిపబ్లిక్ ఆరోపించింది.

రెండు రోజుల క్రితం ప్రెసిడెంట్ నాసర్ బ్రహ్మాండమైన జనసంగం సభలో ప్రసంగిస్తూ ఎమెన్‌కొండ తాతులవారికి సౌదీ అరేబియావారా పాకిస్తాన్ 20 వేల రైఫిల్స్ అందజేసినదని విమర్శించాడు.

ప్రెసిడెంట్ నాసర్ ఆరోపణలను గురించి ఉభయదేశాల మధ్య క్షీణిస్తున్న సంబంధాలను గురించి చర్చించే నిమిత్తం పాకిస్తాన్ రాయబారి త్వరలో కరాచీ వెడతారని తెలుస్తున్నది.

బొంబాయిలో బంగారం ఆభరణాల ధరలు పెరుగుదల

బొంబాయి, జనవరి 12—నేడు బొంబాయిలో బులియన్ మార్కెట్‌లో విక్రయానికి సిద్ధంగా వున్న ఆభరణాల ధరలు బాగా పెరిగాయి. రెండు రోజుల క్రితం బంగారం కంట్రోలు నిబంధనలు ప్రవేశపెట్టడానికి ముందు పది గ్రాముల ఐరువుగల బంగారపు నగ ధర రు. 102-75 కాగా నేడు ఆ ధర 120 రూపాయలకు పెరిగింది.

ప్రస్తుతం బంగారం వ్యాపారులవద్ద నున్న 22, 24 క్యారట్ల నాణ్యం కల వస్తువులు అయిపోకుండా తమ అవసరాలకు అనుగుణంగా కొనుగోలు చేయడానికై ఒక్కసారి కొనుగోలుదారు అధిక సంఖ్యలో మార్కెటులో ప్రవేశించినందు వలన ఈ ధరలు పెరిగిపోయినవి.

1963 జనవరి 13 ఆదివారం
శ్రీ శుభకృత్తునామ సంవత్సర
పుష్య బహుళ చవితి భోగి
చవితి: తె॥ 8.10
నక్ష: రా 9.39
వర్జ్యం: ఉ॥ 8.42 నుంచి 10.24 వరకు
తె॥ 6.12

1963 జనవరి 14 సోమవారం
శ్రీ శుభకృత్తునామ సంవత్సర
పుష్య బహుళ పంచమి
పంచమి పూర్తి
పుష్య: రా॥ 11.39
శేష వర్జ్యం: ఉ॥ 7.57 వరకు
ఉత్తరాయణ పుణ్యకాలం

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

సమితి సేనల పురోగమనం

రెండున్నర సంవత్సరాలుగా రావణాసుర కాష్ఠంవలె రాజుతున్న కాంగో సమస్య ఎట్టకేలకు పరిష్కారం కానున్నదా? కటాంగా వేర్పాటు అంతం కానున్నదా? షోంబే కాళ్ళబేరానికి రావడం కపట నాటకమా, నిజమా? ఈ ప్రశ్నలకు సమాధానాలు మరికొద్ది రోజులలో లభించవచ్చు. ఐక్యరాజ్య సమితిని, ప్రపంచాన్ని విసిగిస్తున్న ఈ సమస్య తాదో పేదో తేలిపోగల సమయం సమీపించింది.

కాంగో స్వతంత్ర రాజ్యమైనప్పటినుంచి దానిలో కటాంగా వేర్పాటునాన్ని షోంబే అవరోధిస్తున్నాడు. కటాంగాలో అస్తిపాస్తు లున్న పాశ్చాత్య రాజ్యాలు కొన్ని అతడిని వెనకవేసుకుని రావడం అతని ఆటలు యిన్నాళ్లు సాగడానికి కారణమైంది. అతడిని నయానా, భయానా లొంగదీయడానికి సమితి చేసిన ప్రయత్నాలన్నీ ఈ కారణం చేతనే విఫలమైనవి. సమితి శాంతియుత విధానాన్ని బలహీనతగా భావించి అతడు ఎప్పటి కప్పుడు దారికి వస్తున్నట్టే కనిపించడం, తిరిగి ఎదురుతిరగడం అనువాయితీ అయిపోయింది. చివరకు కాంగో సమైక్యానికి సమితి దృఢ చర్యలు గైకొనడం, ఆ చర్యలను అమెరికా పూర్తిగా బలపరచడం జరిగేసరికి అతడికి అందగా వున్న రాజ్యాలు వెనుకంజ వేయక తప్పలేదు. కటాంగా ఆర్థిక బలానికి మూలస్తంభమైన యూనియన్ మినియర్ కంపెనీ సయితం రాజీకి వచ్చింది. తన ఆదాయంలో వాటాను షోంబేకు కాక, కేంద్ర ప్రభుత్వానికే వెల్లించడానికి అంగీకరించింది. షోంబేకు తగిలిన గట్టిదెబ్బ బహుశా ఇదే దీనితో ఆడు మరొకసారి—బహుశా ఆఖరు సారి—కాళ్ళబేరానికి రాక తప్పలేదు

కటాంగాలో చాలా భాగాన్ని సమితి సేనలు పశపరచుకొని, ఇప్పుడు కోల్వేజీ దిశగా పురోగమిస్తున్నాయి అది షోంబేకు మిగిలిన ఆఖరి ముఖ్యస్థావరం. అదికూడా పతనమైతే అతడు పూర్తిగా పతనమైనట్టే. సమితి దృఢ వైఖరి గమనించి అతడు దాని చర్యలకు అడ్డు రానని, సహకరించగలనని వాగ్దానం చేశాడు. అయినా సమితి సేనల పురోగమనం శీఘ్రంగా జరగడానికి వీలు లేకుండా కటాంగా సేనలు వంతెనలు మొదలైన వాటిని ధ్వంసం చేయడంద్వారా అవరోధాలు కల్పిస్తున్నాయి. కటాంగా ఆర్థిక జీవితానికి ముఖ్య కేంద్రమైన కోల్వేజీని కూడా ధ్వంసం చేయడానికి యత్నిస్తున్నాయి

ఏమైనా, కటాంగాలో సైనిక చర్యలను విద్యుద్వేగంతో విజయవంతంగా కొనసాగించి, ముగింపుకు తీసుకురావడం సమితి తక్షణ కర్తవ్యం. ఏమాత్రం ఆలస్యం, తాత్సారం జరిగినా షోంబే తిరిగి చెయ్యి జారిపోవచ్చు. సమితి సేనల పురోగమనానికి ఇంతవరకు పెద్దగా ప్రతిఘటన సంభవించలేదు షోంబే సైన్యం చెల్లాచెదరై పోయినందువల్ల ఇకముందు కూడా అంతగా ప్రతిఘటన రాకపోవచ్చు. అందుచేత చేజిక్కిన ఈ అవకాశాన్ని జారవిడుచుకొనడం పొరబాటే కాగలదు; తిరిగి అట్టి అవకాశం సమితికి లభించకపోవచ్చు.

పాలకొల్లులో డాక్టర్ గోపాలం షష్టిపూర్తి ఉత్సవం

శ్రీ పెమ్మరాజు వెంకటరావు అధ్యక్షతన

పాలకొల్లు, జనవరి 12— స్థానిక ప్రముఖుడు శ్రీ డాక్టర్. ఎ. వి. గోపాలం షష్టిపూర్తి ఉత్సవం ఇటీవల ఇక్కడ శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామివారి దేవాలయ ఆవరణలో వైభవోపేతంగా జరిగింది.

శివగంగాస్వామిజీ-శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య అభినవ గంగాధర భారతీస్వామి శ్రీ గోపాలంకు నూతన వస్త్రాలు సమర్పించి ఆశీర్వదించారు. ఆంధ్రప్రదేశ్ అస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్య, పలువురు వేద పండితులు డాక్టర్ గోపాలంగారిని ఆశీర్వదించారు.

60 ఎర్ల జతలతో ఆయనను ఊరేగించారు.

సాయంత్రం సన్మాన సంఘంవారు ఏర్పాటుచేసిన సభకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోపన్యాసం చేశారు.

కార్యదర్శి శ్రీ బి వెంకట్రాజు గుప్త నివేదిక చదివారు. శ్రీ చోడిశెట్టి సూర్యారావు 12 వేల రూపాయలు డాక్టర్ గోపాలంకు సమర్పించారు ఇతరులు రెండువేల వరకు బట్టలు వగైరా సమర్పించారు.

ఆస్థాన కవి శ్రీ కాశీ కృష్ణాచార్య డాక్టర్‌గారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ చెరుకువాడ నరసింహం పంతులు కూడా ప్రసంగించారు.

డాక్టర్‌గారికి బులియన్ మర్చంట్సు అసోసియేషన్‌వారు కనకాభిషేకం చేశారు.

డాక్టర్‌గారి గుణగణాలను ప్రశంసిస్తూ శ్రీయుతులు బొందాడ వెంకట్రాజుగుప్త, అత్యం మామిళ్ళయ్య, అల్లు రామలింగయ్య దాట్ల బలరామరాజు ప్రసంగించారు.

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి, శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, డాక్టర్ ఎం. వి. కృష్ణారావు, డాక్టర్ ఎ. బి నాగేశ్వరరావు. తిరుమలరావు, యన్ బి. పట్టాభిరామారావు, బూర్గుల రామకృష్ణారావు, మద్ది మదర్శనం, డాక్టర్ బలపతిరావు ప్రభృతులు సందేశాలు పంపారు.

శ్రీ వరకాల శేషావధానం డాక్టర్‌గారి జీవితచరిత్ర చదివారు.

తనకు జరిగిన సత్కారానికి శ్రీ గోపాలం ఉచితరీతిని కృతజ్ఞత తెలిపారు.

నెల్లూరు జిల్లాకలెక్టర్ పాదయాత్ర

దర్శి పంచాయతి సమితి ప్రాంతంలో జరపడానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు జనవరి 12— దర్శి పంచాయతీ సమితి గ్రామాలలో నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. బి. రాజగోపాల్ 17వ తేదీ నుంచి 24 వరకు పాదయాత్ర జరపాలని నిశ్చయించారని తెలుస్తున్నది.

ఈ పాదయాత్రలో పంచాయతి సమితి సభ్యులు, ఇతర అధికారులు కూడా పాల్గొంటారు. పంచవర్ష ప్రణాళిక ద్వారా గ్రామీణ ప్రాంతాలలో జరిగిన అభివృద్ధిని వీరు పరిశీలించి, గ్రామస్థుల సాధకబాధకాలను స్వయంగా వింటారు.

ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిని వివరించేందుకు ఏర్పాటుచేయు గ్రామ సభలలో ఆయన ఉపన్యసిస్తారు.

సేలంను రెండు రెవిన్యూ జిల్లాలుగా విభజించే ప్రతిపాదని పై నిర్ణయాన్ని వాయిదా వేయడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది.

చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్ష

లడఖ్, నేపాల్, భూటాన్, సిక్కిం, నీఫాలపై ఆధిపత్యాన్ని అదికోరుతున్నట్టు శ్రీగోపాలరెడ్డి వివరణ

హైదరాబాద్, జనవరి 12—

గత రెండు శతాబ్దాల చైనా చరిత్రను చూసినట్లయితే దాని సామ్రాజ్య విస్తరణ కాంక్ష వ్యక్తమవుతుందని కేంద్ర రేడియో, సమాచార శాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ఈ రెండు వందల సంవత్సరాలలోనే పెకింగ్ ప్రభుత్వం మంచూరియా, మంగోలియా, టిబెట్‌వంటి వాటిని ఆక్రమించుకొన్నదని ఆయన చెప్పారు

ప్రాంతీయ ప్రచారశాఖవారు ఎగ్జిబిషన్ గాంధ్స్‌లో ఏర్పాటుచేసిన ఒక గోష్ఠికి శ్రీ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ లడఖ్, నేపాల్, భూటాన్, సిక్కిం నీఫాలపై ఆధిపత్యాన్ని సంపాదించాలని చైనా ఆత్రుత పడుతున్నదని అన్నారు.

భారత భూభాగంపై చైనీస్ జరిపిన దురాక్రమణను గురించి ఆయన వివరిస్తూ పెకింగ్ దళలవారిగా ఆబద్ధాలను ప్రచారం చేస్తూ వచ్చినదని, ప్రస్తుతం ఇండియాలో వున్న కొన్ని ప్రాంతాలు రెండు వందల సంవత్సరాల క్రితం తమకు చెందినవేనని వీటిని తమ నుంచి బ్రిటిష్ వారు స్వాధీనం చేసుకొన్నారని పెకింగ్ ప్రకటించినదని అన్నారు.

ఆతరువాత ఇండియాలో కొంత భాగం తమదిగా చూపిస్తూ దేశపటాలను ముద్రించినదని దీనిపై భారత ప్రభుత్వం నిరసన తెలియజేయగా, మొదట మిన్నకుండి తిరిగి వాటిని పంపిణీ చేయడం ప్రారంభించారని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

చైనా సేనలు భారత భూభాగంపై దాడి జరపడానికి మూడు గంటలముందు కూడా పెకింగ్ రేడియో ఒక ప్రకటనచేస్తూ, భారతీయ సేనలు చైనా భూ భాగంలోనికి చొచ్చుకొని వస్తున్నవని ఆరోపించినదని ఆయన వివరించారు,

ఆసియాలోని రెండు పెద్ద రాజ్యాలు ఒకదానితో నొకటి కలహించుకొంటుంటే చూడాలనే ఉద్దేశ్యంతో అమెరికా ఇండియా-చైనాలమధ్య పోరాటాన్ని సృష్టించినట్టు పెకింగ్ మరొక ప్రకటనలో పేర్కొన్నదని ఆయన అన్నారు.

ఏది ఎలా వున్నప్పటికి చైనా మోసపు పెత్తుగడలను భారతజాతి దృఢనిశ్చయంతో ఎదుర్కొనవలసి వుందని ఆయన చెప్పారు.

కుటుంబ నియంత్రణ పథకాలు

కొనసాగించాలని డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 12—ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలోకూడా కుటుంబ నియంత్రణ పథకాలను అలక్ష్యం చేయరాదని, ఆర్థికాభివృద్ధి సంస్థ డైరెక్టర్ డాక్టరు వి. కె. ఆర్. రావు చెప్పారు.

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికి బలీయమయిన సైన్యం ఏర్పాటుచేయడానికి దేశంలో జనాభా పెరుగుదల అవసరమని చెప్పే వారి వాదనలు అర్థరహితమని ఆయన అన్నారు.

యుద్ధానికి జన బాహుళ్యం అనవసరమని అదునికి ఆయుధాలు, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన ఇక్కడ భారత్ సేవక్‌సమాజ్ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఉజ్జయిని కమ్యూనిస్టు ప్రముఖుని రాజీనామా

ఉజ్జయిని, జనవరి 12— భారత కమ్యూనిస్టు పార్టీ ఉజ్జయిని జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ మన్ సింగ్ రాహీ నిన్న తన పదవికి రాజీనామా ఇచ్చారు.

శ్రీ రాహీ ఉజ్జయిని మిల్లు కార్మికుల సంఘాన్ని స్థాపించారు, కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గంలోను జాతీయ సమితిలోను ఆయనకు సభ్యత్వం వుంది.

శ్రీ రాహీ నిన్న యిక్కడ పి టి ఐ. విలేకరితో మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల పార్టీలోని సభ్యత్వానికి రాజీనామా ఇచ్చామని చెప్పారు.

శ్రీ రాహీ స్థానే శ్రీహరి కృషారావు జోగేల్కర్‌ను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

లెబనాన్ ప్రధాని ఇండియా పర్యటన

న్యూఢిల్లీ జనవరి 12-లెబనాన్ ప్రధాని శ్రీ రషీద్ కరామ్ ఇండియా ప్రభుత్వం ఆహ్వానంపై జనవరి 15 వ తేదీన ఇక్కడికి వస్తున్నారు ఆయన ఇండియాలో పదిరోజులపాటు పర్యటన జరుపుతారు

లెబనాన్ ప్రధాని ఇండియాకు సందర్శించడం ఇదే ప్రథమం.

సింహళం వాణిజ్య ప్రతినిధివర్గం త్వరలో ఇరాన్‌ను సందర్శిస్తుందని కొలంబో వార్త.

హోంగార్డు దళాలు

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, జనవరి 12—బ్లాకౌట్ ప్రదర్శనలు, యుద్ధ సమయంలో అవసరమయ్యే గోతుల త్రవ్వకం కార్యక్రమాలను తగ్గించి, హోంగార్డు దళాల ఏర్పాటువల్ల ఆదిక శ్రద్ధ వహించవలసిందిగా కోరుతూ రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లేఖలు వ్రాసింది.

విమాన దాడులనుంచి రక్షణకు గత యుద్ధకాలంలో అవలంబించిన పద్ధతులు పాతవని ప్రధాని నెహ్రూ, కేంద్ర హోం మంత్రి భావించినందువల్ల ఈ విధంగా ఆదేశించడం జరిగింది.

ముఖ్య సంస్థలు, కీలక ప్రాంతాలలో మాత్రం ప్రత్యేకంగా జాగ్రత్త తీసుకోవాలని హోం మంత్రిత్వ శాఖ తన లేఖలో సూచించింది.

విదేశీయుల దురాక్రమణవల్ల ఎదురయ్యే తీవ్ర పరిస్థితులను ఎదుర్కొనడానికి దేశమంతా సర్వ సన్నద్ధంగా వుండేట్టు చేయడమే పౌర రక్షణ పథకంలోని ముఖ్య ఉద్దేశమని రాష్ట్రాలకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

అధునాతన ఆయుధాల ఉపయోగంలో పౌరులకు శిక్షణ నివ్వవలసిన అవశ్యకత ఎంతయినా కలదని హోం మంత్రిత్వ శాఖ తన లేఖలో వివరించింది.

వీలయినచోట్ల పౌరులకు రైఫిల్ శిక్షణ నివ్వవలసిందిగా దేశంలోని అన్ని పోలీసు స్టేషన్లకు ఆదేశంజరిపినట్టు తెలుస్తున్నది.

దేశ రక్షణకు పౌరుల శక్తిని ఏ విధంగా సమీకరించాలన్న విషయమై ఈ లేఖలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సూచించింది

దేశంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించడానికై గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో హోంగార్డు దళాలను ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించింది.

అగ్ని ప్రమాదాలు, పరదలు, అంటువ్యాధులు అలముకొన్న అత్యవసర పరిస్థితులలో సంఘానికి తోడ్పడడానికి వీటిని వీరికి శిక్షణ నివ్వాలని హోం శాఖ సూచించింది.

యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యం

ఉత్పత్తి పెంపుదలకు తోడ్పడుతుందని శ్రీ మెక్‌నమారా వివరణ

హైదరాబాద్, జనవరి 12—కార్మికులకు ఫ్యాక్టరీ యాజమాన్యంలో భాగస్వామ్య మివ్వడం అధికోత్పత్తికి దోహదం చేస్తుందని, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి ఏజన్సీ, కార్మిక విభాగం అధిపతి శ్రీ మెక్‌నామారా అన్నారు.

హిందూజాదూర్ సభ ఉపాధ్యక్షుడు శ్రీ బి. ఎన్. మహాదేవ్‌సింగ్ ఏర్పాటు చేసిన కార్మిక కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రస్తుత ఆత్యయిక పరిస్థితుల దృష్ట్యా ఉత్పత్తిని అధికం చేయాలని, వస్తువుల నాణ్యతను పెంచాలని, స్థానిక వనరులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

ఈ సమావేశానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి కూడా హాజరయ్యారు.

కార్మికులు, యజమానులమధ్య సంబంధాలను మెరుగుపరచాలని ఉత్పత్తి పెంపుదల పథకాల విషయంలో కార్మికులతో అన్ని స్థాయిలలోను సంప్రదించాలని, కార్మికులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని కూడా ఆయన వివరించారు.

ప్రస్తుత పరిస్థితిని కార్మికులు సక్రమంగా అవగాహన చేసుకోవాలని ఉత్పత్తిపెంచాలని కార్మికశాఖ మంత్రి శ్రీ గురుమూర్తి ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ మహాదేవ్‌సింగ్ ప్రసంగిస్తూ శ్రీమెక్‌నమారా వస్తూత్పత్తి పెంపుల సమస్యలపై విపులంగా వివరించారని, ఆయన సలహాలు నేడు దేశానికి అవసరమని అన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల సవరణ చట్టం: జనవరి 15 నుంచి అమలు

న్యూఢిల్లీ, జనవరి 12— వర్కింగ్ జర్నలిస్టుల సవరణ చట్టం 1963 జనవరి 15 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

"రక్షణ సన్నాహాలకు స్కౌట్ సభ్యులు తోడ్పడాలి"

రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12— భారత స్కౌట్స్ ఆంధ్రప్రదేశ్ శాఖ సభ్యులను ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ప్రసంగిస్తూ, రక్షణ సన్నాహాలలో ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు

శ్రీ ఎం పి. పాయ్ భారత స్కౌట్స్, రాష్ట్రశాఖ చీఫ్ కమిషనర్‌గాను కూడా వ్యవహరిస్తున్నారు

తొలత రాష్ట్రశాఖ కమిషనర్ శ్రీమతి జడ్ ఆర్. రాజీ శ్రీ పాయ్‌కి స్వాగతం చెప్పారు.

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన శ్రీమతి హరీమున్నీసా బేగం రక్షణ నిధికి 1,527 రూపాయలు, మరికొన్ని బంగారు ఆభరణాలను జిల్లా స్కౌట్స్ సంఘం తరపున శ్రీ ఎం. పి పాయికి అందజేశారు.

స్కౌట్స్ సహకారంతో 5,700 సిగరెట్టులు, మూడువేల పక్కపొడిపొట్లాలు, అయిదువందల రేజర్ బ్లేడులు, సబ్బులు, పుస్తకాలు, 1500 పత్రికలు సేకరించామని ఈ వస్తువులను సరిహద్దు ప్రాంతాలలోని సైనికుల వినియోగార్థం పంపవలసిందిగా శ్రీమతి రాజీ అభ్యర్థించారు.

శ్రీ ఎన్. ఎం. హెచ్. నక్వి వందన సమర్పణ చేశారు.

"దేశరక్షణకు విద్యావంతులు సైన్యంలో చేరాలి"

మహబూబ్‌నగర్ జిల్లా సభలో శ్రీ జె. బి. ముత్యాలరావు హితవు

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12—రక్షణ కృషి బలపరచడానికి విద్యావంతులు అగ్రతులవారు సైన్యంలో చేరాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ జె బి. ముత్యాలరావు ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో తన నియోజక వర్గంలో జరిగిన బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య పోరాటంలో కొన్ని వర్గాల వారు మాత్రమే పాల్గొని త్యాగాలు చేశారని, ఇప్పుడు ఇండియా దురాక్రమణను ఎదుర్కొంటున్నందున, ప్రతివారికి పండిత నెహ్రూ వెనుక నిలబడి పోరాడవలసిన అవకాశం లభించిందని శ్రీ ముత్యాలరావు వివరించారు. రక్షణనిధికి ఉదారంగా విరాళాలివ్వవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ ముత్యాలరావు తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేసి సైన్యంలో చేరడానికి సంసిద్ధత వెల్లడించారు. కాంగ్రెసు అధిష్ఠానవర్గం, కేంద్ర ప్రభుత్వం ఆయన రాజీనామాను పరిశీలిస్తున్నారు

శ్రీ ముత్యాలరావు ధనవాడ, కోస్గి, మర్కాల్, హన్వాడ, మహబూబ్‌నగర్, షాద్‌నగర్‌లలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలలో ప్రసంగించారు.

ఇసకలపాలెం అగ్నిబాధితులు

ప్రభుత్వం సహాయానికి శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 12— ఇసకలపాలెం అగ్నిబాధితులకు గృహనిర్మాణానికి, వలస కొనుక్కోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని శాసనసభలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ఇటీవల ఇక్కడొక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తిచేశారు. ఆ గ్రామస్థులందరూ బెస్తవారు.

నివారణ చర్యలకు ఏటా ప్రభుత్వం డబ్బు ఖర్చుపెట్టడానికంటె, పేదప్రజలు శాశ్వతంగా అగ్ని ప్రమాదంలేని గృహాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వం దీర్ఘకాలికి ఋణాలు యిచ్చి అగ్ని ప్రమాదాలకు శాశ్వత పరిష్కారం చేయాలని శ్రీ లచ్చన్న వివరించారు.

ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 12 — రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ యస్ ఆర్. నైశివరామ ప్రసాద్ 15 వ తేదీన ఇక్కడనుంచి కారులో బయలుదేరి ఖమ్మం వెళ్ళి అక్కడ నుంచి రాత్రి మదిర వెడతారు 16 వ తేదీన బస్సుగళ్ళపాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పారంభోత్సవం చేసి మధ్యాహ్నానికి విజయవాడ చేరతారు. 17 వ తేదీ నుంచి 27 వరకు కృష్ణాజిల్లా అంతటా పర్యటిస్తారు.

సోవియెట్ ఉన్నత ప్రభుత్వోద్యోగి శ్రీ నికొలాయ్ అర్గనోవ్‌ను బల్గేరియా రాయబారిగా శ్రీ జార్జి జెనిసోవ్ స్థానే నియమించినట్టు మాస్కో వార్త.

కృష్ణాజిల్లా గన్నవరం సమితి అధ్యక్షులు డాక్టర్ సి ఎల్. రాయుడు గన్నవరంలో పెంచిన చెఱకుతోట 27 అడుగుల ఎత్తు పెరిగిన ఈ చెఱకుతోట అఖిల భారత చెఱకు పంట పోటీలలో పాల్గొంటున్నది. కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఒరామరెడ్డిగారలు జనవరి 12 వ తేదీన ఈ తోటను తిలకించారు ఎకరాకు నూరు టన్నుల చెఱకు పండవచ్చునని భావించబడుతున్నది

ఇండియాతో వాణిజ్యం అభివృద్ధికి పాకిస్తాన్ ప్రభుత్వం ఆత్రుత

కలకత్తా, జనవరి 12—

ఇండో-పాకిస్తాన్ వాణిజ్య ఒప్పందాన్ని గురించి వచ్చే మార్చి నెలలో పునఃపరిశీలన జరిగినప్పుడు, ఉభయదేశాల మధ్య ఇంకా హెచ్చు వాణిజ్యం జరగాలని తాము కోరగలమని పాకిస్తాన్ వాణిజ్య మంత్రి శ్రీ వహీదుజ్జామాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ వహీదుజ్జామాన్ ఖట్మండూలో ఒక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకొని నిన్న ఇక్కడకు వచ్చారు.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య మార్చిలో జరుగనున్న వాణిజ్య సంబంధమైన కర్చలలో న్యూస్‌ప్రింట్ మొదలైన వాటిని ఎగుమతి చేయగలమని తాము తెలియజేస్తామని పాకిస్తాన్ ప్రస్తుతం మలయా మరికొన్ని ఆగ్నేయాసియా దేశాలకు న్యూస్ ప్రింట్‌ను సరఫరా చేస్తున్నదని, ఇండియా ఎంత మొత్తాన్ని కోరితే అంత మొత్తాన్ని తాము పంపగలమని ఆయన వివరించారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య మరింత సహకారం పుంజవలసిన ఆవశ్యకతను గురించి ఆయన నొక్కిచెబుతూ అన్ని పొరుగు రాజ్యాలతో ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని బడుగు దేశాలతో మిత్రత్వాన్ని నెరపాలని తమ ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు.

ఆందువల్ల సాంఘిక, ఆర్థిక సంబంధమైన విభేదాలు ఎన్ని వున్నప్పటికి చైనాతో తాము వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకొన్నామని ఆయన చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై న్యూఢిల్లీలో జరుగనున్న ఇండో-పాక్ చర్చలు విజయవంతం కావాలని తాను కోరుకొంటున్నానని. చైనా-ఇండియా సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరించబడుతుందని తాను ఆశిస్తున్నానని ఆయని అన్నారు.

లండన్ చర్చలపట్ల డెహ్లావీ సంతృప్తి

పాకిస్తాన్ ప్రతినిధి ప్రకటన

లండన్, జనవరి 12 — పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి ఎస్. కె. డెహ్లావీ ఫిబ్రవరి మొదటవారంలో ఆస్ట్రేలియా సందర్శిస్తారని పాకిస్తాన్ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

భారత - చైనా సరిహద్దు, కాశ్మీర్ సమస్యలపై బ్రిటిష్ ప్రభుత్వంతో సహ ప్రతిపక్ష నాయకులతోను ఆయన చర్చలు జరిపారు, ఆయన ఆదివారంనాడు పాండ్ వెళ్ళవలసి వున్నది.

లండన్‌లో తాను జరిపిన సంభాషణల పట్ల ఆయన సంతృప్తి చెందారని పాకిస్తాన్ వర్గాలవారు తెలియజేశారు. కాశ్మీర్ సమస్య పరిష్కారంలో అమెరికా, బ్రిటన్‌లు తోడ్పడగలవని ఆయన విశ్వసించినట్టు కూడా ఆ వర్గాలు వెల్లడించాయి.

డెహ్లావీ పశ్చిమ యూరోపియన్ రాజ్యాలను సందర్శించగలరని ప్రస్తుత కార్యక్రమం ప్రకారం ఫిబ్రవరి 6 లేక 7 వ తేదీనాటికి అల్జీయా వెళ్ళవలసి వున్నదని పాకిస్తాన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

హైదరాబాద్‌లో గాలిపటాలపై నిషేధం

హైదరాబాద్, జనవరి 12— హైదరాబాద్ నగర పోలీసు చట్టం క్రింద బహిరంగ సభలలోను, రోడ్లమీద గాలిపటాలు ఎగరవేయడాన్ని నిషేధిస్తూ ప్రకటన జరిగింది చట్టాన్ని అతిక్రమించినవారిని ప్రాసిక్యూషన్ చేస్తారు.

కోయంబత్తూరుకు సుమారు 65 మైళ్ళ దూరంలో వున్న ఈ రోడ్‌లో వున్న రోడ్డు జంక్షన్ వద్ద రెండుప్యాసింజర్ బస్సు ఢీకొనగా 46 మంది గాయపడినట్టు తెలుస్తున్నది.

రోదసీ నౌకల ప్రయోగానికి తగు స్థలం

ఫ్రెంచి ప్రభుత్వం అన్వేషిస్తున్నదట

పారిస్, జనవరి 12—రోదసీ నౌకలను ప్రయోగించడానికి తగు స్థలంకోసం ఫ్రెంచి ప్రభుత్వం అన్వేషిస్తున్నదని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో మొన్న వెల్లడించబడింది.

రోదసీ పరిశోధనలో మిగిలిన యూరపియన్ రాజ్యాలు వినియోగించుకొనడానికి ఇక్కడ ఫ్రాన్సు అవకాశం కల్పిస్తుందట.

ఇలాంటి స్థావరం నిర్మాణంలో ఎదుర్కొనవలసి వచ్చే చిక్కులను గురించి గత సంవత్సరం పరిశీలన జరిగిందని ఫ్రెంచి ప్రతినిధి శ్రీ రోలెండ్ నంజస్సర్ చెప్పారు.

పి. ఎస్. పి., సోషలిస్టు పార్టీల విలీనం సమస్య

ఢిల్లీలో ఉభయ పక్షాల నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 12— ప్రజా సోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీని ఏకంచేసే అవకాశాన్ని గురించి ఉభయ పక్షాల నాయకులు మొన్న ఇక్కడ రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

పి. ఎస్. పి. తరపున శ్రీయుతులు అశోక్ మెహతా, గంగాశరణ్ సిన్హా సురేంద్ర ద్వివేదీ, ప్రేమ్ భాసిన్, రామ్‌చంద్రవికల్లాలు, సోషలిస్టుపార్టీ తరపున శ్రీయుతులు రాజనారాయణ సింగ్, రామ్‌సేవక్ యాదవ్, రామమిశ్రాలు ఈ చర్చలలో పాల్గొన్నారు.

సోషలిస్టు పార్టీ ప్రణాళిక ప్రాతిపదికగా ఉభయపక్షాలు ఏకం కావాలని భారతపూర్ సమావేశంలో చేసిన తీర్మానంపై పి ఎస్.పి నాయకులు కొన్ని వివరణలను కోరినట్టు తెలుస్తున్నది.

సోషలిస్టు పార్టీ కోరికపై జరిగిన ఈచర్చలు "ప్రయోజన దాయకంగా" వున్నవని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఉభయ పక్షాల నాయకులు తిరిగి సమావేశమయ్యే అవకాశమున్నట్టు ఒకప్రకటనలో పేర్కొన్నారు.

కాకినాడలో ప్రీమియం బహుమతి బాండ్ల విక్రయం

కాకినాడ, జనవరి 12 — ప్రీమియం బహుమతి బాండ్ల విక్రయానికి ఇటీవల ఇక్కడ మునిసిపల్ చైర్మన్ శ్రీ యస్. అప్పారావు ప్రారంభోత్సవం చేశారు.

ప్రీమియం బహుమతి బాండ్ల పథకాన్ని గురించి జాతీయ పొదుపు సంస్థ రీజనల్ అసిస్టెంటు డైరక్టర్ శ్రీ వి కొండారెడ్డి వివరించారు

శ్రీ బి. రవీంద్రనాథ్ (మునిసిపల్ కమిషనర్) శ్రీ. జె. అప్పారావు ప్రసంగిస్తూ కొత్త బహుమతి బాండ్లు కొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. కేశవరావు వందన సమర్పణ చేశారు.

దేశం వెంత్తంపై 50 లక్షల క్షయ వ్యాధి పీడితులు

కేంద్ర మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ప్రకటన

కోయంబత్తూరు, జనవరి 11—క్షయలాంటి ప్రమాదకరమైన వ్యాధుల నివారణకు స్వచ్ఛంద సంస్థలు తోడ్పడగలవని కేంద్ర ఆరోగ్య శాఖ

రాశిచక్రం

గురు	రాశిచక్రం		శుక్ర రాహు
బుధ కేతు శని			
రవి	శుక్ర		

13-1-63 మొదలు 19-1-63 వరకు

గ్రహస్థితి : కర్కాటకంలో కుజుడు; వృశ్చికంలో శుక్రుడు; సూర్యుడు 14 వ తేదీ వరకు 12 గంటల వరకు ధనుస్సులో, తరువాత మకరంలో; మకరంలో బుధ,శనులు; కుంభంలో గురువు; చంద్రుడు సింహ, కన్య, తులా రాసులలో; రాహువు కర్కాటకంలో; కేతువు మకరంలో.

* * *

బంగారు ధర గతవారంకన్నా ఈ వారం మరికొంత ప్రోత్సాహకరంగా ఉంటుంది. 16, 17, 18 తేదీలలో వ్యాపారం బాగుంటుంది.

* * *

వేరుశనగ వస్తు, నూనె ధరలు వారాంతంలో 18, 19 తేదీలలో పెరిగే సూచనలున్నవి.

మేషం : (అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా)

ఈ వారం రెండవసగం ఎక్కువ అనుకూలంగా ఉంటుంది. వ్యవహారపు చికాకులలోనుంచి బయటపడతారు. డబ్బు సమస్యలు తగ్గుతవి. ఖర్చుల బెడదలు తగ్గడం వల్లను, రాబడిలో కొంత పెరుగుదల కనబడడంవల్లను మనస్సుకు కొంత విశ్రాంతి ఏర్పడుతుంది. కొన్నినెలలనుంచి అంతులేకుండా చేస్తూ వస్తున్న ప్రయాణాలకు అంతం కనబడుతుంది. రాజకార్యాలలో అధికారుల వల్ల కలుగవలసిన అనుకూలత కలుగుతుంది. ఈ వారం వ్యాపార విషయాలలో మీతో చేరడానికి కొందరు మీ దగ్గరకు వస్తారు ఆ సంబంధంలో మీ ప్రయత్నాలు ఫలించే సూచనలు కనబడుతవి. వాహనాలమీద, మిషనులమీద, మీ ఆలోచనలు సాగుతవి పిల్లల శుభ కార్యాలు అనుకూలంగా నెరవేరుతవి. పుణ్య, ధర్మకార్యాలు జరుగుతవి. 15, 16 తేదీలలో ఆనారోగ్యం, త్రిప్పట; వ్యవహారసంబంధంలో అనుకూల సూచనలు. 17, 18 తేదీలలో వృత్తి. వ్యాపారాలలో అనుహంత, బంధుమిత్ర సమావేశం; సత్ప్రసంగాలు.

సింహం : (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం మీరు కొన్ని ప్రతికూల సంఘటనలను ఎదుర్కొనవలసి వస్తుంది. ఉద్యోగ, వృత్తులలో మీకు సహాయం చేస్తామన్నవారు, చేస్తూ వున్నవారు హఠాత్తుగా ఎదురు తిరుగుతారు. దానితో మీరు కర్తవ్యతోచనిస్థితిలో పడుతారు. ఈ వారం స్థిరాస్తి కొనడం, అమ్మడం-ఈ రెండు విధాలయిన వ్యవహారాలలోను ఆంతో ఇంతో నష్టం, చిక్కు రాగల అవకాశాలున్నవి. అందువల్ల వీలయినంత వరకు ఆ సంబంధమయిన తాపత్రయాలు తగ్గించుకొనడానికి ప్రయత్నించడం మంచిది. వ్యాపారంలో కొత్త మనుష్యులతో సంబంధాలు వస్తవి. వారి ద్వారా మీకు అనుకూలత ఉంటుంది. పిల్లల విద్య, శుభకార్యాల సంబంధమయిన ప్రయత్నాలు కలసి వస్తవి. 13,14 తేదీలలో త్రిప్పట; ఆహార, విశ్రాంతులకు విఘ్నాలు: పెద్ద ఖర్చులు

కన్య : (ఉత్తర 2, 3, 4 పా: హస్త, చిత్త 1, 2 పా)

దైవకార్యాలు, పుణ్యకార్యాలు, తీర్థయాత్రలు నెరవేరుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో లోగడ ఉంటూవచ్చిన చిక్కులు కొలగిపోతవి. హోదా, గౌరవం పెరుగుతవి స్థిరాస్తికి సంబంధించిన వ్యవహారాలు పరిష్కారం అవుతవి, ఆ పరిష్కారాల వల్ల లాభ ప్రయోజనం ఉంటుంది. వారాంతంలో బంధువర్గంలోని కొందరతో వివాదాలు వస్తవి. ఏవైన స్థానపు మార్పులు వస్తవి. మీరు ఒక ముఖ్యవిషయంలో బాగా జాగ్రత్తగా ఉండాలి. ఎదుటివారి ధోరణి తెలుసుకోకుండా వారికి సహాయం చేయడానికి పోకూడదు, హితబోధ చేయకూడదు. మీ ఆరోగ్యం విషయమై కొంతవరకు జాగ్రత్తగా ఉండడం అవసరం. 18, 19 తేదీలలో రేసు, లాటరీ వంటి ప్రయత్నాలలో అనుకూలత; అదికారులవల్ల సహాయం.

తుల : (చిత్త 3, 4 పా: స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

ఈ వారం మీకు లౌకిక వ్యవహారాలలో కొంత శ్రమ కనబడుతుంది. వాటిధోరణి మీరు ఊహించినట్టుగా ఉండదు. ఆప్తులుగా కనబడినవారే బాగా శ్రమ పెడతారు. దీనికి తోడు డబ్బు విషయంలో కూడా చిక్కులు ఏర్పడుతవి. మీరు అంతగా వేసుకొనని పెద్ద ఖర్చులు కొన్ని వస్తవి. మీ చిక్కులు తెలియక కొందరు, తెలిసి కొందరు బంధువులు, అతిథులు మీ నెత్తిన వచ్చి కూర్చుంటారు. వృత్తి వ్యాపారాలలో తగినంత జోరు ఉండదు. రూపాయి ఖర్చుపెడితే ఆ రూపాయినే సంపాదించుకొనడంగా ఉంటుంది. దైవ,పుణ్యకార్యాలు నెరవేరుతవి కాని, వాటికి మధ్యమధ్య అంతరాయాలు ఎక్కువ. స్థిరాస్తిమీద, అభివృద్ధికై డబ్బు ఖర్చుపెట్టవలసి వస్తుంది. ఏ పరిస్థితిలోను ఆప్తులు పెంచుకొనే ఆలోచనలు చేయవద్దు. 13, 14 తేదీలలో గాయాలు, త్రిప్పటలు; దుబారా ఖర్చులు.

వృశ్చికం : (విశాఖ 4 పా: అనూరాధ, జ్యేష్ఠ)

లౌకిక వ్యవహారాలలో ఈ వారం ఎక్కువ అనుకూలంగా వుంటుంది కోర్టులలో అధికారులవల్ల వ్యవహారాలు అనుకూలంగా పరిష్కారం అవుతవి. అయితే, ఈ సంబంధంలో ప్రయాణాలు, పెద్దఖర్చులు తప్పనిసరి అవుతవి. ఈ సమయంలో శుభకార్యాలు అనుకూలించి వచ్చే సూచనలు కనబడుతవి. పెద్ద మొత్తాలలో డబ్బు ఖర్చుపెట్టే ఆలోచనలు చేస్తారు. ఇళ్ళు కట్టడం, భూములు కొనడం, పశువులు కొనడం మొదలయిన పనులమీదికి బుద్ధి పోతుంది ఈ వారం మొదటి సగంలో ప్రయాణాలు ఎక్కువ. చేతిలోకి ఎంత డబ్బువచ్చినా ఈ ప్రయాణాల క్రిందనే నలిగిపోయిందా అనిపిస్తుంది. పిల్లల ఆరోగ్యం సరిగా ఉండదు. 15, 16 తేదీలలో డబ్బు రాబడి, శుభ, విజయవార్తలు.

ధనుస్సు : (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం వ్యవహారాలు, వివాదాల కోసం చాలా డబ్బు ఖర్చు అవుతుంది ఈ సంబంధంలో మీరు పట్టుదలలు పెంచుకొని ముందుకు దూకడంవల్ల నష్టపడడమే సంభవిస్తుంది. అంతేగాదు, ఇంకా అనేక విధాల ఆశాంతికి గురికావడం జరుగుతుంది. ఈ సమయంలో ఎంత నిబ్బరం చూపితే అంతక్షేమం. దైవికంగా ఒక మిత్రుడు మీకు ధనసహాయం, మాట సహాయం చేస్తాడు. అతను మీ ఉద్రేకాలను ఆవేశాన్ని, తగ్గించడానికి ప్రయత్నిస్తాడు. 17, 18 తేదీలలో వృత్తి, వ్యాపారాలలో అనుహంత, బంధుమిత్ర సమావేశం; సత్ప్రసంగాలు.

మకరం: (ఉత్తరాషాఢ 2, 3, 4, పా) శ్రావణం, ధనిష్ఠ 1, 2. పా.

గ్రహబలం ఎక్కువ అనుకూలంగా ఉంటుంది. శ్రమలేకుండా అనేక పెద్ద ప్రయత్నాలు అందివస్తవి ముఖ్యంగా ఉద్యోగ, వృత్తులలో అనుకూల మార్గాలు ఏర్పడతవి. దైవం వలెనట్టుగా మీకు సహాయం చేయవలసిన వారు మీ దగ్గరకే వస్తారు. మీకు దారీ తెన్నూ చూపిస్తారు. కుటుంబపు అశాంతి కూడా తగ్గిపోతుంది, ఎన్నో రోజుల నుంచి లోలోపల కాగుతూవున్న కుటుంబ వ్యవహారాలు బయటపడి పరిష్కారం అయిపోతవి, మీరు స్థిరాస్తి,విలువగల వస్తు, వాహనాలు అభివృద్ధి చేసుకొనేందుకు దారి ఏర్పడుతుంది. ఒక్క విషయం ఏమంటే, యంత్రాలు, ఫ్యాక్టరీలు వంటి వ్యాపార సంబంధాలలో ముందు ఎప్పుడో రాగల లాభ ప్రయోజనాలను గురించి ఈ సమయంలో పెద్ద మొత్తాలలో డబ్బు ఖర్చుపెడతారు. 17, 18, 19 తేదీలలో ఆత్మీయుల ఆరోగ్య క్షేమాలను గురించి డబ్బు పెట్టి ప్రయాణాలు చేస్తారు. వృత్తిలో ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం : (ధనిష్ఠ 3, 4 పా; శతభిషం. పూర్వాభాద్ర, 1,2, 3 పా.)

గత వారంకన్నా ఈ వారం డబ్బు వృత్తి, వ్యాపారాల సంబంధంలో అనుకూలంగానే ఉంటుంది, మీ ఆలోచనలు ప్రయత్నాలు కలిసివస్తవి స్థిరాస్తి, చరాస్తి లోగడకన్నా అభివృద్ధి చేసుకొనగలుగుతారు. ఈ సమయంలో కూడా కొందరు మీకు చిక్కులు కలగించడానికి మీరు శ్రమపడితే చూడడానికి అంతో ఇంతో తాపత్రయపడుతూనే ఉంటారు. అయితే, దైవం-అదృష్టం-అనేది వజ్రకవచమాదిరి మిమ్ములను కాపాడుతుంది మీకు ఏ ఉపద్రవాలు రావు. పిల్లల శుభ కార్యాలను గురించి, వారి విద్య మొదలయిన అభివృద్ధి విషయాలను గురించి, మీ ఆలోచనలు, మీ ప్రయత్నాలు తృప్తిగా ఫలిస్తవి. శిల్పం, రచన, వైద్యం—ఈ మార్గాలలో కృషి చేసేవారికి,—ఈ రాశివారికి—బాగా యోగదాయకంగా ఉంటుంది. 16, 17, 18 తేదీలలో స్థిరాస్తి వృద్ధి, వ్యాపారంలో అభివృద్ధికి అవకాశాల శుభ వార్తలు; విందులు.

మీనం : (పూర్వాభాద్ర, 4 పా: ఉత్తరాభాద్ర, రేవతి.)

నమ్మవలసిన వారిని మనసారా నమ్మకపోయినందువల్ల లోగా ఏర్పడిన చిక్కులలో నుంచి మీరు బయటపడేందుకు దారులు ఏర్పడుతవి, మీరు లక్ష్యం చేయకపోయిన మీ మీద శ్రద్ధ, ఆదరం ఉన్న మీ ఆప్తులు మీ విషయంలో లోపం చూపకుండా సహాయం చేయడానికి, సమయంకోసం ఎదురు చూస్తూ ఈ సమయంలో మీకు చేయవలసిన సహాయం చేస్తారు వ్యవహారరంగంలో, రాజీపడే దారిలో వ్యవహారాలు పరిష్కారం అవుతవి. డబ్బు చిక్కులు తగ్గుతవి. తొందరపడి దూరపు ప్రయాణాలు ఇప్పుడు పెట్టుకొనవద్దు. వృత్తి వ్యాపారాలలో స్థానపు మార్పులు వస్తవి. రేసు, లాటరీవంటి వాటిమీద దూరచూపవద్దు. 14, 15 తేదీలలో విజయం, స్థిరాస్తి అనుకూలత; డబ్బు రాబడి.

పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147-11 డి. కాలాజీ నగర్, మద్రాసు-14.

రక్షణ నిధికి రు. 2500 విరాళం

ఢిల్లీ చిత్రకళా సంఘంచే ప్రధాని నెహ్రూకు సమర్పణ

న్యూఢిల్లీ జనవరి 12—ఇక్కడి చిత్రకళా సంఘంవారు జాతీయ రక్షణ నిధికై 2500 రూపాయలను ప్రధాని నెహ్రూకు సమర్పించారు.

ఢిల్లీనగరం, తదితర పట్టణాలకు చెందిన విద్యార్థులు రచించిన శ్రీ నెహ్రూ చిత్రాలను ప్రధాని నెహ్రూకు చూపించారు.

గత నవంబర్ 14 వ తేదీన ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవమైన "బాలల దినోత్సవం" సందర్భంలో చిత్రకళా సంఘం బాలలకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో ఉత్తమైనవిగా ఎన్నిక చేసిన నెహ్రూ చిత్రాలను ఆయనకు సమర్పించారు.

"క్షుద్బాధ విమోచన సప్తాహం"

మార్చి 21 నుంచి జరుగుతుందట

రోమ్ జనవరి 12 — క్షుద్బాధ విమోచన సప్తాహాన్ని ప్రపంచ వ్యాప్తంగా 1963 మార్చి 21వ తేదీనుంచి జరపాలని సమితి ఆహార, వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. ఆర్. సేన్, సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌లు మొన్న ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

వాషింగ్టన్‌లో వచ్చే జూన్‌లో జరగనున్న ప్రపంచ ఆహార మహాసభ చర్చలకు తోడ్పడుకుందనికూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మీరు ఆ వ్యక్తి సలహాను అనుసరించి, మనసును అదుపులో పెట్టుకొనడం మంచిది. ఆరోగ్యం విషయంలో కూడా ఈ వారం జాగ్రత్తగా ఉండాలి. ఆహార విహారాలలో నియమబద్ధంగా ఉండాలి, స్థిరాస్తివల్ల అప్రయత్నంగా కొంత లాభం కనబడుతుంది. 13, 14 తేదీలలో త్రిప్పటం, దైవకార్యాలు; ఆప్తులను గురించి ఆశాంతి కరమయిన వార్తలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచారశాఖ వారు రక్షణపై నిర్మించిన డాక్యుమెంటరీ ఫిలిం విడుదల సందర్భంగా మొన్న హైదరాబాద్‌లో జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

కోల్వేజ్ వైపు సమితి సేనల పురోగమనం

విధ్వంసక కార్యక్రమాలకు దిగితే కఠిన చర్యలుతప్పవనిపోంబేకుఅదౌలాహెచ్చరిక

లియొపాల్డ్‌విల్, జనవరి 12—

కటాంగాలోని ప్రముఖ మైనింగ్ కేంద్రమైన కోల్వేజ్ పట్టణానికి 70 మైళ్ళ సమీపంలోకి సమితి సేనలు పురోగమించినవి.

కోల్వేజ్‌లోమైనింగ్ గనులను ధ్వంసం చేస్తే కాంగో కేంద్ర ప్రభుత్వం షోంబేను అరెస్టు చేసి, కట్టాన్ని అనుసరించి కఠిన చర్యలు తీసుకొనగలదని అదౌలా మొన్న రాత్రి హెచ్చరించారు.

సమితిలోని భారతీయ దళం ఒకటి దీకూ వెనదిపై వున్న కకాంబావరకు పురోగమించింది. ఆ నదిని దాటడానికి తగిన స్థలం కోసం పరిశీలిస్తున్నదని సమితి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

జాదోత్‌విల్‌కు పశ్చిమంగా వున్న మైనింగ్ కేంద్రానికి భారతీయ సేనలు ఎట్టి ప్రతిఘటన లేకుండా చేరుకున్నాయి.

సమితి సేనలు కటాంగా రెండు వైపుల నుంచి పురోగమిస్తున్నవని సమితి ప్రతినిధి చెప్పారు. ఒక దళం ఎలిజబెత్‌విల్‌కు ఆగ్నేయ దిశ నుంచి సకానియాకు, రెండవది వాయవ్య దిశనుంచి కోల్వేజి వైపు పురోగమిస్తున్నవని ఆయన వెల్లడించారు.

నాయవ్య రంగంలో విన్న రాజ పుటానా రైఫిల్స్ దళంవారు సుబా నగర పరిసరాలను ఆక్రమించారు.

ములుంగ్విషి ప్రాంతంలో ఒక వంతెనను ధ్వంసం చేయడంవల్ల ములుంగ్విషి ప్రాంతంలో సమితి సేనలు ఆగిపోవలసి వచ్చింది.

జాదోత్‌విల్‌కు 30 కిలోమీటర్ల దూరంలో వున్న భాంగోలోకు మొన్న మద్రాసు పటాలం ఆక్రమించుకొన్నది.

సమితి సేనలు సకానియా వైపు పురోగమిస్తుండగా గుర్తు తెలియని విమానం ఒకటి ఆ సేనల మీదుగా ఎగిరిందని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు. ఆ విమానం రొడీషియాకు చెందినది కావచ్చునని, ఈ విషయాన్ని రొడీషియా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళగలమని కూడా ఆయన చెప్పారు.

ఉథాంట్‌కు ఆఫ్రికన్ రాజ్యాల సమర్థన

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ, భద్రతాసంఘం కాంగో విషయంలో చేసిన తీర్మానాలను అమలుజరపడానికి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తీసుకొంటున్న చర్యలను తాము బలపరుస్తున్నామని సమితిలోని ఆఫ్రికన్ గ్రూప్‌కు చెందిన రాజ్యాలు నిన్న ప్రకటించాయి.

త్వరలోనే కాంగో పునరేకీకరణ జరగగలదన్న ఆశాభావాన్నికూడా వారు వెలిబుచ్చారు. ఈ విషయాన్ని అరబ్ రిపబ్లిక్‌కు చెందిన మహమ్మద్ విల్ జయ్యాత్ మొన్న న్యూయార్క్‌లో ప్రకటించారు.

ఈ ప్రకటనను లిబియన్ ప్రతినిధి తప్ప గ్రూప్‌లోవున్న 31 రాజ్యాల ప్రతినిధులు ఆమోదించారు. ఆఫ్రికన్ గ్రూప్ రాజ్యాలు ఇథియోపియా, గినీల అభ్యర్థనను పురస్కరించుకొని నిన్న రహస్యంగా సమావేశమైనవి.

కాంగోపై సమితి చేసిన తీర్మానాలను అమలు జరపడంలో ఆఫ్రికన్ గ్రూప్ రాజ్యాల అండదండలను సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు తెలియజేసే నిమిత్తం కామరూన్, దహోమి, ఘనా; గినీ, అరబ్ రిపబ్లిక్, సూడాన్, టాంగన్యికాలకు చెందిన ఏడుగురు ప్రతినిధులు ఆయనను కలుసుకొన్నారు.

కాంగో ప్రభుత్వంతో మైనింగ్ కంపెనీ ఒప్పందం

మైనింగ్ కంపెనీకి చెందిన నుంకాలు, విదేశీ మారక ద్రవ్యం లియొపాల్డ్‌విల్ అధికారులను చెల్లించే విషయమై ఆ సంస్థ ప్రతినిధి కాంగో కేంద్ర ప్రభుత్వంతో ఒక ఒప్పందం కుదుర్చుకొన్నట్టు సమితి ప్రతినిధి ఒకరు నిన్నరాత్రి న్యూయార్క్‌లో చెప్పారు.

ఆ ఒప్పందం ముసాయిదాను అమైనింగ్ కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు సమర్పించే నిమిత్తం ఆ ప్రతినిధి బ్రస్సెల్స్ వచ్చారట. కూడా ఆ వర్గాలు వెల్లడించాయి.

మాక్మిలన్‌కు అదౌలా లేఖ

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌కు కాంగో ప్రధాని అదౌలా వ్రాసిన లేఖ నిన్న విదేశాంగ కార్యాలయానికి చేరిందని లండన్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి ఒకరు చెప్పారు

లియొపాల్డ్‌విల్ నుంచి తిరిగి వచ్చిన లండన్‌లోని కాంగో దౌత్యోద్యోగి థామస్ మంజా ఈ లేఖను లార్డ్ హోంకు అందజేశారు.

మైనింగ్ స్థావరాలను విధ్వంసం చేయకుండా సమితితో ఒక రాజీమ కుదుర్చుకొనవలసిగా షోంబే తన మంత్రులకు తెలియజేసినట్టు బ్రస్సెల్స్‌లోని మైనింగ్ సంస్థ ప్రతినిధి చెప్పారు.

కటాంగా సైనికులకు సమితి సేనాని హెచ్చరిక

కటాంగాలోని వంతెనలను ధ్వంసం చేస్తే వాటికి బాధ్యులైన వ్యక్తులను కఠినంగా శిక్షించగలమని కాంగోలోని సమితి సేనల సేనాని జనరల్ కెబ్బెడి నిన్న హెచ్చరించారు.

లూఫిరా వంతెనను ధ్వంసం చేసిన వారిపై కఠినచర్యలు తీసుకొనగలమని కూడా ఆయన అన్నారు.

అమెరికా సంస్థలకు నష్టపరిహారం

వాషింగ్టన్ హెచ్చరికపై సింహళం మంత్రివర్గం చర్చ

కొలంబో, జనవరి 12 — సింహళంలోని అమెరికన్ పెట్రోలు కంపెనీల ఆస్తులను స్వాధీనం చేసుకున్నందుకు వాటికి నష్ట పరిహారం చెల్లింపకపోతే, ఫిబ్రవరి 1 వ తేదీనుంచి తమ ఆర్థిక సహాయాన్ని నిలిపివేయ గలమని అమెరికా చేసిన హెచ్చరికనుగురించి మొన్న సింహళమంత్రివర్గం చర్చించింది.

ప్రధాని సిరిమావో మంగళవారంనాడు ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తరువాత ఆ సమస్యను గురించి విపులంగా చర్చించాలని మంత్రులు నిర్ణయించారు.

మంత్రివర్గ సమావేశానంతరం తాత్కాలిక ప్రధాని శ్రీ సి. పి. డి సిల్వా పత్రికల వారితో మాట్లాడుతూ ప్రధాని తిరిగి రాగానే అమెరికా ప్రభుత్వానికి జవాబు పంపబడుతుందనిచెప్పారు. నష్టపరిహారం చెల్లించక బదుతుందని ఆయన అన్నారు.

సమష్టి వర్తకంలో బ్రిటన్ చేరిక

ఈ ఏడాదిలో జరుగవచ్చునని ప్రధాని మాక్మిలన్ ఆశాభావం

లండన్, జనవరి 12 — సమష్టి మార్కెటులో చేరడానికి బ్రిటన్ చేస్తున్న ప్రయత్నం 1963 లో ఫలించ వచ్చునన్న ఆశాభావాన్ని ప్రధాని మాక్మిలన్ బర్మింగ్ హామ్ వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు

కామన్‌వెల్త్ ప్రయోజనాలకు భంగం కలుగ కుండా యూరప్ ఆర్థిక వ్యవస్థలో బ్రిటన్ సంపూర్ణమైన పాత్రను నిర్వహించడానికి వీలైనమార్గాన్ని అన్వేషించే నిమిత్తం 1962 లో అనేక చర్చలు జరిగినవని ఆయన అన్నారు.

1962 లో ఈ కృషి ఫలించలేదని, దైవకృపవల్ల 1963 లో ఫలించ వచ్చునని ఆయన చెప్పారు.

18 మంది టిబెటన్‌ల అరెస్టు

డార్జిలింగ్, కాలింపాంగ్ ప్రాంతాలలో గూఢచారి చర్యలు జరుపుతున్నారట

డార్జిలింగ్, జనవరి 12—

గూఢచారి చర్యలను నెరపుతున్నారనే ఆరోపణపై గతకొలది రోజులలో 18 మంది టిబెటన్ జాతీయులను అరెస్టు చేసినట్టు అధికారవర్గాలు నిన్న యిక్కడ వెల్లడించాయి.

వీరిలో కొంతమంది ఇటీవల టిబెట్ నుంచి ఇండియాలోనికి ప్రవేశించారు.

డార్జిలింగ్ కాలింపాంగ్ ప్రాంతాలలో అరెస్టు చేసిన ఈ 18 మందిని నిర్బంధ సైనిక శిబిరాలలోనికి పంపారు. వీరిలో ఒక స్త్రీ కూడా వున్నది.

సిక్కిం పోలీసులు రాంగ్పో పోలీస్ చెక్ పోస్టు వద్ద అరెస్టు చేసిన నలుగురు టిబెటన్‌లను కూడా భారత ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్న ఆరోపణపై అరెస్టుచేసి సైనిక శిబిరాలలోనికి పంపారు.

బీహారులో శీతల వాయువులవల్ల అయిదుగురి మృతి

దర్భాంగా(బీహారు), జనవరి 12—

గత అయిదు రోజులలోను శీతలవాయువుల మూలంగా దర్భాంగాజిల్లాలో అయిదుగురు మృతి చెందినట్టు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

ఈ జిల్లాలో గత ఆదివారం నుంచి శీతల వాయువులు వీస్తున్నాయి ఉష్ణోగ్రత 35.5 డిగ్రీలకు పడిపోయింది.

పొటాషియం క్లోరైడ్

ఉత్పత్తికి కాండ్లాలో కర్మాగారం స్థాపన

న్యూఢిల్లీ, జనవరి 12—మిశ్రమ ఉప్పు నుంచి పొటాషియం క్లోరైడ్‌ను, మెగ్నీషియం సల్ఫేట్‌ను ఉత్పత్తి చేసే నిమిత్తం భావనగర్‌లోని కేంద్ర ఉప్పు పరిశోధన సంస్థ కాండ్లావద్ద ఒక కర్మాగారాన్ని నెలకొల్పబోతున్నది.

ఒక ప్రయివేట్ సంస్థ సహకారంతో నెలకొల్పుతున్న ఈ కర్మాగారంలో రోజుకు రెండు మూడు టన్నుల పొటాషియం క్లోరైడ్, పది టన్నుల మెగ్నీషియం సల్ఫేట్ ఉత్పత్తి కాగలదు.

ఇండియా ప్రస్తుతం పొటాషియం క్లోరైడ్‌ను చురివిగా దిగుమతి చేసుకొని ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా పంపిణీ చేస్తున్నది.

మిశ్రమ లవణాల నుంచి పొటాషియం క్లోరైడ్‌ను ఉత్పత్తిచేసే కర్మాగారాలలో కాండ్లా కర్మాగారమే దేశంలో మొదటిది అవుతుంది.

చైనా, అల్బేనియాలపై మాస్కో పత్రిక దాడి

శాంతియుత సహజీవనాన్ని నిరసిస్తున్నట్టు చీలిక తేవడానికి యత్నిస్తున్నట్టు విమర్శ

మాస్కో, జనవరి 12—

చైనా అల్బేనియాలు శాంతియుత సహజీవనాన్ని నిరసిస్తున్నవని ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు తీసుకురావడానికి యత్నిస్తున్నవని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" నిన్న తీవ్రంగా విమర్శించింది.

ప్రావడా ఈ ఆరోపణలను గత సోమవారంనాడు తన సంపాదకీయంలో చేసింది తాను చేసిన ఆరోపణలను సమర్థిస్తూ విదేశాలు చేసిన ప్రకటనలను నిన్న దాదాపు నాలుగు పేజీలలో ప్రచురించింది.

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ పత్రిక లా హ్యూమనైట్‌లో ఆపార్టీ పాలిట్‌బ్యూరో సభ్యుడు రెమాండ్ గిల్లట్ వ్రాసిన వ్యాసంలోని కొన్ని భాగాలను ప్రావడా నిన్న ప్రచురించింది.

ఒక వైపున చైనా, అల్బేనియా కమ్యూనిస్టు పార్టీలమధ్య విభేదాలు, మరొక వైపున మొత్తం కమ్యూనిస్టు పార్టీలమధ్య విభేదాలు కలవని ఫ్రెంచి పార్టీ నాయకుడు ఆ వ్యాసంలో విమర్శించారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో నిర్చిన్న ధోరణులకు అల్బేనియా నాయకులు ప్రారంభించారని, ప్రస్తుతం వాటిని చైనా పార్టీ బహిరంగంగా అనుసరిస్తున్నదని ఆ పత్రిక ఖండించింది.

ప్రావడాలో లోగడ వ్రాసిన వ్యాసం కంటె ఇది చైనాపై మరింత ప్రత్యక్షంగా జరిపిన దాడి అని పశ్చిమరాజ్యాల పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

సరిహద్దు వివాదంలో చైనా వైఖరి

మార్క్సిస్టు సిద్ధాంతాలకే విరుద్ధమని అమెరికన్ కమ్యూనిస్టుపార్టీ విమర్శ

వాషింగ్టన్, జనవరి 12—

రష్యా, చైనా పార్టీలమధ్య సిద్ధాంతరీత్యా జరుగుతున్న వివాదంలో అమెరికా కమ్యూనిస్టు పార్టీ రష్యాను సమర్థించి, చైనా పార్టీని విమర్శించింది.

తైవాన్, హాంగ్‌కాంగ్, మాకావ్ విమోచన విషయంలో మెత్తటి వైఖరి అవలంబిస్తూ, మరికొన్నింటి విషయంలో మొండి వైఖరి అవలంబిస్తున్నదని అమెరికా కమ్యూనిస్టు పార్టీ మొన్న ఒక ప్రకటనలో విమర్శించింది.

క్యూబాసంక్షోభం విషయంలోను, తదితర సిద్ధాంత సమస్యల విషయంలోను మాస్కో అవలంబించిన వైఖరిని ఆ పార్టీ గట్టిగా సమర్థించింది.

ఇండియాతో తనకుగల సరిహద్దు వివాదంలో చైనా ప్రపంచ మార్క్సిస్టు ఉద్యమం అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని కూడా ఆ పార్టీ విమర్శించింది.

అమెరికా కమ్యూనిస్టు పార్టీ తన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నది:

"భారత-చైనా సరిహద్దుసంఘర్షణలు దురదృష్టకరమైనవిగా మేముపరిగణించి. అసంఘర్షణలు ప్రారంభమైన రోజునే పోరాటాన్ని విరమించి శాంతియుతంగా పరిష్కరించుకొనాలని కోరాము. ఈ వివాదంలో న్యాయమైనదా కాదా అన్న విషయం ఎలా వున్నప్పటికీ ప్రపంచ శాంతికే సామ్రాజ్యవాదులవల్ల ప్రమాదం వాటిల్లగల తరుణంలో చైనా ఈ వివాదంలో చిక్కుకొన్నది.

"ఇది మాస్కోలో 81 పార్టీల మహాసభ చేసిన ప్రకటనకు విరుద్ధం కదా?"

చెక్ ప్రభుత్వ చైనా వ్యతిరేకవిధానం

మాస్కో, పెకింగ్ విభేదాలకు సూచకమని ఢిల్లీ దౌత్యవర్గాల భావం

న్యూఢిల్లీ, జనవరి 12 — ప్రాగ్‌లోని చెకొస్లొవేకియా, చైనా ఫ్రెండ్‌షిప్ క్లబ్ చెకొస్లొవేకియా, ఉత్తర వియత్నామ్ క్లబ్‌లను పోలీసులు స్వాధీనంలోకి తీసుకొనడం, ప్రాగ్‌లోని అల్బేనియా ఫ్రెండ్‌షిప్ క్లబ్ పూర్తిగా మూసివేయడము, ఈ సంఘటనలు రష్యా, చైనాల మధ్య విభేదాలు తీవ్రతరం కావడాన్ని తెలియజేస్తున్నవని ఇక్కడి దౌత్య వర్గాల ద్వారా తెలియవచ్చింది.

చెకొస్లొవేకియా ప్రభుత్వం అనుసరిస్తున్న అల్బేనియా వ్యతిరేక విధానాన్ని తిరస్కరించిన అనేకమంది కమ్యూనిస్టు ఉద్యోగులను, అధికారులను పదవులనుంచి తొలగించారని ప్రాగ్‌నుంచి చేరిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

చెకొస్లొవేకియా ప్రభుత్వ చర్యలవల్ల రష్యా, చైనాల మధ్యగల విభేదాలు బహిర్గతమైనట్టు దౌత్యకమవుతున్నదని దౌత్య పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

ప్రధాని క్రుశ్చెవ్ వచ్చే మంగళవారం నాడు తూర్పుజర్మనీ కమ్యూనిస్టు పార్టీమహాసభకు హాజరుకానున్న సంఘటనకూడా చైనా, రష్యాల విభేదాలకు కారణమనికూడా ఇక్కడి భావిస్తున్నారు.

బెర్లిన్ కాంగ్రెసులో ఈ విభేదాలు బహిర్గతం కాగలవని బ్రిటిష్ పత్రికలు వ్రాశాయి.

ప్రాగ్‌లోని చైనా రాయబార కార్యాలయాన్ని ఇద్దరు పోలీసులు కాక ఎనిమిది మంది పోలీసులు కాపలా వున్నారని తెలియవచ్చింది.

ప్రాగ్‌లోని చెక్ విద్యార్థులు ఒక హాస్టల్‌లో వుంటున్న నలుగురు చైనీస్ విద్యార్థులపై చేయి చేసుకున్నారట.

చెకొస్లొవేకియాలోకి అక్రమంగా ప్రవేశించే చైనీయుల జాబితాను తయారు చేయడానికి అక్కడి ప్రభుత్వం పూనుకొన్నది.

బ్రూనే తిరుగుబాటు మంత్రివర్గం ఏర్పాటు

మనీలా, జనవరి 12 — బ్రూనే తిరుగుబాటు ప్రధాని అజహారి మొన్న తన యుద్ధ మంత్రివర్గాన్ని ప్రకటించారు.

ఈ మంత్రివర్గం నాయకత్వాన ఉత్తర బోర్నియోలో నెల రోజులుగా తిరుగుబాటు జరుగుతున్నదని ఆయన వెల్లడించారు.

అయితే, ఈ మంత్రివర్గంలోని 14 మంది సభ్యుల పేర్లను భద్రత కారణాల దృష్ట్యా ప్రకటించలేదు.

నెర్వి టాల్

నరముల బలహీనతకున్నూ, రక్తపోటుకున్నూ రామబాణము. అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔ., సీసా 5-75. పో

2,500 చదరపు మైళ్ల భారత భూభాగం

గత సెప్టెంబరు 8 తర్వాత చైనా ఆక్రమించుకున్నట్టు అంచనా

న్యూఢిల్లీ, జనవరి 11—చైనా 1962 సెప్టెంబర్ 8 వ తేదీ తరువాత దురాక్రమణద్వారా సంపాదించి, తమ అధీనంలోనే వుంచుకొనాలని ప్రయత్నిస్తున్న భారత భూభాగం 2,500 చదరపు మైళ్ళు వుంటుంది.

ఈ ప్రాంతం ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం కంటె నాలుగు రెట్లు పెద్దది. న్యూయార్క్ నగరం కంటె ఎనిమిది రెట్లు, హాంకాంగ్ ప్రాంతం కంటె ఆరు రెట్లు ఎక్కువగా వుంటుంది.

చైనావారు తమ అధీనంలో వుంచుకోవాలని కోరుతున్న ఈ 2,500 చదరపు మైళ్ళ ప్రాంతంలో లండన్ నగరం ఇరవయ్యవ వంతు ప్రమాణంలో వుంటుంది.

ఇండియాకు చైనా నిరసన లేఖ

పెకింగ్, జనవరి 11—ఇండియాలోని చైనా రాయబార కార్యాలయ విధులను భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదని అంటూ దానికి నిరసన తెలుపుతూ, చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ నేడు ఇక్కడ భారత రాయబార కార్యాలయానికి ఒక లేఖ అందజేసినట్టు నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

భారత ప్రభుత్వం గత నవంబర్ 2 వ తేదీన కలకత్తా, బొంబాయిలలోని చైనా బ్యాంకి బ్రాంచీలను స్వాధీనం చేసుకొనడంతో పాటు, ఇండియా, నేపాల్‌లలోని చైనా రాయబార కార్యాలయాలు కలకత్తా, బొంబాయిలలోని మాజీ కాన్సులేట్ జనరల్‌కు చెందిన నిధులను కూడా స్వాధీనం చేసుకొందని ఆ లేఖలో తెలుప బడింది.

ఈ నిధులను తిరిగి ఇవ్వవలసిందిగా ఇండియాలోని చైనా రాయబారి కార్యాలయం భారత ప్రభుత్వాన్ని కోరగా, ఈ విషయంలో జ్యాపంచేసి డిసెంబర్ 22 వ తేదీ వరకు ఇవ్వడం జరుగ లేదని ఈ లేఖ వివరించింది.

ఈ విధంగా నిధులను భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడం, దౌత్య విధానాలను ఉల్లంఘించడమని, అంతర్జాతీయ పద్ధతికి కూడా పూర్తి విరుద్ధమని ఆ లేఖలో చైనా ఆరోపించింది.

కాలేజీ విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ

మేజర్ జనరల్ వీరేంద్ర సింగ్ ప్రకటన

మద్రాసు, జనవరి 12— కళాశాలలలో నిర్బంధ సైనిక శిక్షణ ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం అమోదించిందని ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

దీన్ని అమలు జరపడానికి ప్రత్యేకంగా శాసనం చేయవలసిన అవసరం లేదని విద్యా సంస్థల నిబంధనల ద్వారా అమలు జరప వచ్చునని ఆయన చెప్పారు.

మద్రాసునగరంలోని కళాశాలలకు చెందిన ఎన్. సి. సి. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎన్. సి. సి. లో చేరే విద్యార్థులకు ముందుగా రెండు సంవత్సరాలు రైఫిల్స్‌లో శిక్షణగరుపుతారని, తర్వాత వైమానిక, నౌకా విభాగాలలో చేర్చుకొన బడతారని కూడా జనరల్ వీరేంద్ర సింగ్ తెలియజేశారు.

రిపబ్లిక్ దినోత్సవం

విద్యుద్దీపాల అలంకరణ రద్దుకు బొంబాయి పౌరుల నిర్ణయం

బొంబాయి, జనవరి 12—ఆత్యయిక పరిస్థితి సంభవించిన దృష్ట్యా రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో బొంబాయి నగరంలో విద్యుద్దీపాల అలంకరణను, ఇతర ఔత్సాహిక కార్యక్రమాలను రద్దుచేయాలని రిపబ్లిక్ దినోత్సవాల కమిటీ నిశ్చయించింది.

మొన్న జరిపిన కమిటీ సమావేశానికి నగరమేయర్ డాక్టర్ ఎన్. ఎన్. షా అధ్యక్షత వహించారు.

రిపబ్లిక్ దినోత్సవాన్ని యథోచితంగా జరపాలని తీర్మానించారు. రక్షణ నిధికి విరాళాలను సేకరించే నిమిత్తం ఉపసంఘాన్ని నియమించారు.

శ్రీ ఎం. జె. దేశాయ్‌తో అమెరికా రాయబారి భేటీ

న్యూఢిల్లీ, జనవరి 11—ఇండియాలో అమెరికా రాయబారి, కెనడా హైకమిషనర్ నేడు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌ని కలుసుకున్నారు.

గ్రీక్ రాయబారి కామనవెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ వై.డి.గుండేవియాను కలుసుకున్నారు.

సోషలిస్టు పార్టీ జాతీయ సంఘ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 11—సోషలిస్టుపార్టీ జాతీయ సంఘ సమావేశం ఈ నెల 26, 27 తేదీలలో ఇక్కడ జరుగుతుందని ప్రకటించబడింది.

ప్రధాని నెహ్రూతో శ్రీ డాంగే సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 11—భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే నేడు ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు.

ఇటీవల యూరపియన్ రాజధానులలో పర్యటించి వచ్చిన డాంగే తన పర్యటనానుభవాలను శ్రీ నెహ్రూకు వివరించినట్టు తెలుస్తున్నది.

ఈ పర్యటనలో ఆయన రెండు సార్లు మాస్కో వెళ్ళారు.

చైనా-భారత సరిహద్దు వివాదంపై భారత కమ్యూనిస్టుపార్టీ చైనాని విదేశాలలోని కమ్యూనిస్టు పార్టీలకు వివరించే నిమిత్తం డాంగే ఇటీవల పర్యటన జరిపారు.

బంగారం కంట్రోలు బోర్డు

18 వ తేదీన సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 11 — ఇటీవల రూపొందించిన బంగారం కంట్రోల్ నిబంధనలను అమలుపరచడానికై ఏర్పాటయిన "బంగారం కంట్రోల్ బోర్డు" 18, 19 తేదీలలో బొంబాయిలో సమావేశం కాగలదని తెలుస్తున్నది.

చైనా యుద్ధవిరమణ ప్రతిపాదన

తాను విశ్వసించనని తవాంగ్ ప్రధాని లామా ప్రకటన

బ్రహంపూర్ (నౌగాంగ్) జనవరి11—చైనీస్ యుద్ధ విరమణ ప్రకటనల పట్ల తనకు విశ్వాసం లేదని తవాంగ్ బౌద్ధ మఠంలోని ప్రధాని లామా థెంపో కెసాంగ్ పుంట్సో నిన్న ఇక్కడ చెప్పారు

న్యుమోనియా నుంచి కోలుకొన్న శ్రీ థెంపో విలేకరులతో మాట్లాడుతూ తను ఎల్లప్పుడు శాంతినే ఆభిలషిస్తానని, అయితే టిబెట్ ప్రజల విషయంలో చైనీయులు అనుసరించిన వైఖరి తన కెంతో బాధాకరంగా వున్నదని అన్నారు.

చైనీయులు తవాంగ్ రాగానే తనకోసం, తన అనుచరులకోసం సంతృప్తిగా గాలించినట్టు వార్తలు వచ్చినవని, భారత భూభాగంనుంచి ఆఖరి చైనీయుడు వెళ్ళే వరకు తను తవాంగ్ తిరిగి వెళ్ళబోనని ఆయన చెప్పారు.

శ్రీ మాగంటి బాపినీడుకు అస్వస్థత

మద్రాసు, జనవరి 11—ప్రముఖ జాతీయవాది శ్రీ మాగంటి బాపినీడు కొన్నాళ్ళుగా అస్వస్థులుగా వున్నారు.

శ్రీ బాపినీడు గత నెల 20 వ తేదీన వాల్తేర్ జయలుదేరివెడుతుండగా రాజమండ్రి వచ్చేసరికి పక్షవాతం వచ్చింది. ఆయన సామర్లకోటలో దిగి ఆసుపత్రిలో వారం రోజులు చికిత్సపొంది తరువాత మద్రాసు చేరుకొన్నారు.

శ్రీ బాపినీడు ప్రస్తుతం మద్రాసులోని తన స్వగృహంలోనే చికిత్సపొందుతున్నారు. ఆయన ఇప్పుడు కుడికాలు, కుడిచేయి కొద్దిగా కదల్చగలుగుతున్నారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, జనవరి 11 -	
ఓపెనింగ్ ..	34.63
క్లోజింగ్	34.25

పార్లమెంటు బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 18 వ తేదీన ప్రారంభం

ఆ నెల 28 వ తేదీన 1963-64 సంవత్సరపు కేంద్ర బడ్జెట్‌ను ప్రతిపాదించే సూచన

న్యూఢిల్లీ, జనవరి 11—పార్లమెంటు బడ్జెట్టు సమావేశం ఫిబ్రవరి 18 వ తేదీన రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రసంగంతో ప్రారంభం కాగలదని తెలుస్తున్నది.

ఈ సమావేశం మే నెల మొదటి వారం వరకు వుండగలదని తెలుస్తున్నది.

1963-64 సంవత్సరపు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్టు ఫిబ్రవరి 28 వ తేదీన ప్రవేశ పెట్టబడుతుంది. రైల్వే బడ్జెట్టును అంతకుముందే ప్రవేశపెడతారు.

జనవరి 21 వ తేదీనుంచి 25 వరకు జరిగే పార్లమెంటు సమావేశంలో చర్చకు ప్రభుత్వం బిల్లులను సిద్ధం చేశారు.

అయితే చైనా - భారత సరిహద్దు తాజా పరిస్థితిని గురించి ఉభయ సభలు చర్చించగలవని భావిస్తున్నారు

ఈ చర్చ లోకసభలో జనవరి 21 వ తేదీన, రాజ్యసభలో జనవరి 23 వ తేదీన జరగాలని తాత్కాలికంగా నిర్ణయించారు.

ఈ అయిదు రోజుల సమావేశంలోను ఇంతవరకు పూర్తికాకుండా నిలచివున్న బిల్లులతో పాటు ఒకటి రెండు కొత్త బిల్లులు కూడా ప్రవేశ పెట్టబడగలవు.

వీటిలో ఇండియన్ యూనియన్ నుంచి విడిపోవాలని కోరడాన్ని నేరంగా పరిగణించడానికి ఉద్దేశించిన రాజ్యాంగం సవరణ బిల్లు కూడా వున్నది.

ఖోవాజాతి ప్రజల త్యాగనిరతి

శ్రీ బి. ముఖర్జీ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 12—టొమ్‌డిలా పతనం తర్వాత భారతీయ సైనికులు వెనుకకు వస్తున్న సమయంలో టొమ్‌డిలాకు తూర్పుగాను, దక్షిణంగాను వున్న గ్రామాలలో నివసిస్తున్న ఆకా, ఖోవా కొండజాతి ప్రజలు వారితోతో తోడ్పడినట్టు బేస్ సూపరింటెండెంట్ శ్రీ బి. ముఖర్జీ తెలియజేశారు;

శ్రీ ముఖర్జీ కొంతమంది ఉద్యోగులతో కలసి డిసెంబర్ ఎనిమిదవ తేదీన ఈ ప్రాంతాలలో పర్యటించి వచ్చారు.

ఆకా, ఖోవా కొండజాతి ప్రజలు భారతీయ సైనికులకు కావలసినంత ఆహారాన్ని యిచ్చి తమ సొంత మనుషులుగా ఆదరించారని ఆయన అన్నారు.

గాయపడిన ఒక సైనికుడికి మూడు రోజులపాటు చికిత్సచేసి, చైనీయులు అటువేపు వచ్చినా పట్టుకొనడానికి వీలులేని విధంగా వారు ఆతనికి తమ దుస్తులను ఇచ్చారని శ్రీ బెనర్జీ చెప్పారు.

పౌర రక్షణ కార్యక్రమాలు

భారత ప్రభుత్వానికి సలహా నివ్వడానికై బ్రిటిష్‌నిపుణుని రాక

న్యూఢిల్లీ, జనవరి 11—పౌర రక్షణకు తీసుకొనవగు చర్యల విషయమై భారత ప్రభుత్వానికి సలహా నివ్వడానికై పౌర రక్షణ కార్యక్రమాల నిర్వహణలో పేరు పొందిన బ్రిటిష్ నిపుణుడు మేజర్ జనరల్ స్టెఫెన్ ఇర్విన్ నేడు బ్రిటన్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

భారత ప్రభుత్వం ఆహ్వానంపై ఇక్కడకు వచ్చిన మేజర్ జనరల్ ఇర్విన్ ఈ దేశంలో రెండు లేక మూడు వారాల పాటు వుండి ముఖ్య ప్రాంతాలను సందర్శిస్తారు.

ఆయన నేటి ఉదయం పౌర రక్షణ శాఖ డైరక్టర్ జనరల్ అయిన లెఫ్టినెంట్ జనరల్ శర్దానందసింగ్‌తో చర్చలు జరిపారు.

లండన్‌లోని హోం శాఖ కార్యాలయంలో పౌర రక్షణ శాఖ అధికారిగా వున్న బ్రిటిష్ ఉపమంత్రి మేజర్ జనరల్ ఇర్విన్ 30 సంవత్సరాలు భారత సైన్యంలో పనిచేశారని, ఆయనకు ఇండియాలో పౌరరక్షణ సమస్యలను గురించి బాగా తెలుసునని తెలుస్తున్నది.

ఎముకలు కొరికే చలి; ఎటుచూసినా మంచుకొండలు; బావురుమనే నిశ్శబ్దం. లడఖ్‌లోని ఈ పరిసరాలకు మన సైనికులు అలవాటుపడ్డారు. ధైర్యస్థయిర్యాలతో తమ విధులు నిర్వర్తిస్తూ, తీరిక వేళలలో ఆటపాటలతో గడుపుతున్నారు

ఇండియాకు అమెరికా ఆయుధ సహాయం

సెనెట్ సంఘాల వివాదం ఫలితంగా ఆలస్యం కాగల సూచనలు

వాషింగ్టన్, జనవరి 11—అమెరికా సెనెట్‌కు చెందిన సాయుధ బలాల సంఘం, విదేశీ సంబంధాల సంఘాల మధ్య అధికారానికి సంబంధించి ఏర్పడిన వివాదం వల్ల ఇండియాకు అమెరికా ప్రభుత్వం చేయదలపెట్టిన విస్తృత సైనికసహాయానికి కొంత యిబ్బంది ఏర్పడ వచ్చునని తెలుస్తున్నది.

సాధారణంగా పాకిస్తాన్‌కు అనుకూలంగా వుంటూ కన్సర్వేటివ్ భావాలుగల వారితో కూడిన సెనెట్ సాయుధ బల సంఘానికి అధ్యక్షుడు లిటర్ రస్సెల్ మొన్న ఒక ప్రకటనచేస్తూ ఇండియాకు అమెరికా చేస్తున్న ఆయుధ సహాయాన్ని గురించి తమ సంఘం దర్యాప్తు జరిపించగలదని చెప్పారు.

అయితే, అమెరికా విదేశ సహాయ కార్యక్రమం అనే అంశం ఈ సంఘానికి చెందినట్టిదికాదు. ఈ అంశంపై అధికారం విదేశీ సంబంధాల సంఘానిది. ఈ సంఘంలో ఎక్కువమంది లిబరల్స్ వున్నారు. ఇండియా అలీన విధానంపట్ల వీరికి సానుభూతి కలదు.

ఇండియాకు ఆధునిక ఆయుధాలను సప్లయి చేయరాదని, చైనాతోతిరిగి సంఘర్షణ ఏర్పడితే, ఈ ఆయుధాలు చైనీస్ కమ్యూనిస్టులకు వశంకావచ్చునని సెనెటర్ రస్సెల్ అన్నారు.

విదేశ సంబంధాల సంఘంలో సభ్యుడు, గత సంవత్సరం ఇండియాకు సహాయం తగ్గించాలని బోరాడిన ప్రముఖుడు అయిన సెనెటర్ స్టూవర్ట్ సిమింగ్టన్ కూడా రస్సెల్‌ను సమర్థించారు.

కాంగ్రెస్‌కు కొత్తగా ఎన్నికైన సభ్యులలో ఇండియా వ్యతిరేక ప్రచారాన్ని పాకిస్తాన్ తీవ్రంగా కొనసాగిస్తున్నది. అయినా పాకిస్తాన్ ప్రచారాన్ని వీరు పట్టించుకొనడం లేదు.

"సియాట్లో" "సెంటో"ల నుంచి తాము వైదొలగగలమని గడచినవారం ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ బెదిరించారని, అలాంటప్పుడు పాశ్చాత్య రాజ్యాల మిత్రరాజ్యంగా పాకిస్తాన్ చిత్తశుద్ధిని ఇక్కడ ప్రదర్శిస్తున్నదని కొత్త కాంగ్రెస్ సభ్యులలో కొందరు ప్రశ్నిస్తున్నారని "వాషింగ్టన్ పోస్టు" వెల్లడించింది.

వీరు ఈ కింది విషయాలను కూడా జ్ఞాపకం చేస్తున్నారని "వాషింగ్టన్ పోస్టు" వ్రాసింది :

లావోస్‌గుండా కమ్యూనిస్టు గెరిల్లాలు ప్రవేశించకుండా థాయ్‌లెండ్‌ను రక్షించడానికి 1961 లో పాకిస్తాన్ నామమాత్రంగానైనా చిన్న సైనిక దళాన్ని పంపలేదు.

కమ్యూనిజాన్ని ప్రతిఘటించడానికి, ఆత్మరక్షణకు అన్న పేరుతో పాకిస్తాన్ అమెరికన్ ఆయుధ సహాయాన్ని తీసుకుంటున్నప్పటికీ కమ్యూనిస్టు చైనాతో అది ఇటీవల సరిహద్దు ఒప్పందాన్ని చేసుకున్నది. ఇంతేకాక, చైనాతో అది కొత్త వాణిజ్య ఒప్పందాన్ని చేసుకుంటున్నది కూడా.

మూడవది: పెట్రోలు గనులు పరిశోధనకు పాకిస్తాన్ సోవియెట్ సహాయాన్ని కోరింది.

శ్రీమతి సిరిమావోకృషి

ఫలప్రదం కావాలని తాను కోరుతున్నట్టు ఢిల్లీ సభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11—ఇండియా - చైనాలమధ్య సరిహద్దు వివాదం పరిష్కారానికి శ్రీమతి సిరిమావో బండారు నాయకె చేస్తున్న కృషి సఫలం కావాలని తాను కోరుతున్నట్టు ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

భారత దేశానికి నూతన వ్యక్తి కానటువంటి శ్రీమతి బండార నాయకెను ఆహ్వానించడం తనకు హర్షదాయకమని శ్రీ నెహ్రూ అన్నారు.

వారు చర్చించే ముఖ్య సమస్యలను అలా వుంచి, ఒక వ్యక్తిగా, సింహళ ప్రధానిగా, స్వర్గీయ బండార నాయకె సతీమణిగా, శ్రీమతి బండారు నాయకెను ఆహ్వానించడం హర్షదాయకమని ఆయన చెప్పారు.

శ్రీమతి బండారు నాయకె తన ప్రయత్నంలో సఫలం కావాలని తాను కోరుతున్నానని ఆయన అన్నారు.

ఇక్కడ ఇండో - సిలన్ మైత్రి సంఘం శ్రీమతి బండారు నాయకె గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మానసభలో ప్రధాని నెహ్రూ ప్రసంగించారు.

శ్రీమతి బండారు నాయకె ఈ సభలో మాట్లాడుతూ, శాంతియుత, మైత్రీభావ రాయబారంపై తాను ఇండియా వచ్చానని, ఇండియా - చైనా వివాదం శాంతియుతంగా పరిష్కారం కావడానికి తన ప్రయత్నాలు తోడ్పడాలని వాంఛిస్తున్నానని అన్నారు.

ఇండియా - సింహళ దేశాల ముఖ్య సంబంధాలు అనాదిగా వున్నవని, మన ఉభయ దేశాల మధ్య నెలకొని వున్న ఈ వాస్తవిక ఉన్నత మైత్రీ సంబంధం వల్లనే, ఇండియా-చైనాల మధ్య వివాదం శాంతియుత పరిష్కారానికై ప్రయత్నించే పెద్ద బాధ్యతను స్వీకరించడానికి తాను సాహసించానని ఆమె అన్నారు.

పరిస్థితిని సానుభూతితో పరిశీలించి, మిత్రుని ప్రయోజనాలకు దోహదం చేసే విధంగా వ్యవహరించడం స్నేహితుని బాధ్యత అని నేను విశ్వసిస్తాను అని ఆమె ఉద్ఘాటించారు.

ఇండియా-సింహళం సంబంధాలను గురించి శ్రీమతి సిరిమావో ప్రస్తావిస్తూ, మన ఉభయ దేశాల మధ్య కొన్ని సమస్య లుండవచ్చునని కాని అవి సంప్రతింపుల ద్వారా, ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలోనే ఎల్లప్పుడు పరిష్కారం కాగలవన్న సంగతి తనకు తెలుసునని చెప్పారు.

ఇండియా, సింహళ దేశాల మధ్య అత్యంత సన్నిహిత సంబంధం కలదని, సాంస్కృతికంగా, రాజకీయంగా, సాంఘికంగా భారత దేశంలో కలిగే ప్రతి ముఖ్యమైన మార్పు సింహళ దేశంలో ప్రతిబింబిస్తుందని ఆమె అన్నారు. గతంలో ఈ విధంగా వుండేదని, ఇప్పుడు కూడా అది సత్యమని ఆమె చెప్పారు.

బుద్ధుని సందేశం సింహళ దేశానికి ఇండియా ఇచ్చిన ఉత్తమ బహుమానమని ఆమె అన్నారు.

ఇది సింహళం ఎప్పటికీ తీర్చలేని ఋణమని శ్రీమతి సిరిమావో చెప్పారు.

ఇండియాతో సింహళ సంబంధాలు శతాబ్దాల నాటివని, స్వతంత్ర దేశంగా సింహళం ఆవిష్కరించడానికి ముందే నెలకొని వున్నవని ఆమె అన్నారు.

తమ పూర్వీకులు క్రీస్తు పూర్వం ఆయిదవ శతాబ్దిలో భారత దేశం నుంచి వచ్చివేసి సింహళంలో స్థిరపడిపోయారని, అప్పటినుంచి ఇండియాతో సన్నిహిత సంబంధాలు కలవని ఆమె తెలిపారు.

భారతదేశంనుంచి సింహళం స్వీకరించిన బుద్ధుని సందేశం సింహళ ప్రజల జీవితాలను, భావాలను, ప్రవర్తనలను అగణ్యస్థాయికి మార్చివేసినదని ఆమె ఉద్ఘాటించారు.

అందువల్ల ఆసియాలో శాంతి నెలకొల్పడానికి ప్రయత్నించవలసిన బాధ్యత మాపై కలదని తాను భావిస్తున్నానని ఆమె అన్నారు.

ఇండో - సిలన్ మైత్రీ సంఘం వంటి సంఘాలు వివిధ దేశాల మధ్య సహృద్భావ మైత్రీ సంబంధాలను కొనసాగించడానికి తోడ్పడగలవని శ్రీమతి సిరిమావో తెలియజేశారు.

అనంతరం ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ, భారత దేశానికి కొత్త కాని, శ్రీమతి సిరిమావో బండారు నాయకెను ఆహ్వానించడం తనకు హర్షదాయకమని అన్నారు.

ఇండియా, సింహళం సంబంధాలు పురాతనమైనవని ఆయన చెబుతూ, మన ఉభయ దేశాలను సన్నిహితంచేసేవి, ఆధ్యాత్మికంగాను, ఇతర విషయాలలోను ఒకే మార్గాన్ని అనుసరించజేసే, రాజకీయ సంబంధంకంటె బలవత్తరమైన సంబంధాలు కొన్ని మనమధ్య కలవని తెలియజేశారు.

ఈ కార్యక్రమం ఏర్పాటయిన, "సింహళ యాత్రా కేంద్రాన్ని", గురించి ఆయన ప్రస్తావిస్తూ ఇండియా-సింహళ దేశాల మధ్య ఆధ్యాత్మికంగా వున్న సన్నిహిత సంబంధాలకు ఈ భవనం చిహ్నమని అన్నారు.

ఈ కేంద్రం నిర్మాణానికై భారత ప్రభుత్వం ఉచితంగా స్థలం సమకూర్చింది.

అంతకుముందు ఈ సంఘం ఉపాధ్యక్షుడు మేజర్ జనరల్ రావు, శ్రీమతి బండారు నాయకెను ఆహ్వానిస్తూ, శ్రీమతి సిరిమావో ఈ కేంద్రం సందర్శన ఇండియా - సింహళం దేశాల మైత్రిని పెంపొందించడంలో ఆమె దూపే ఆసక్తికి నిదర్శనమని అన్నారు.

ఈ సందర్భంలో శ్రీమతి సిరిమావోకు బుద్ధుని కాంస్య విగ్రహం బహూకరించారు.

అనంతరం శ్రీమతి సిరిమావో ఈ కేంద్రాన్ని సర్వవేక్షించి ఇండో - సిలన్ మైత్రీసంఘ సభ్యులతో కలసి తేనీరు స్వీకరించారు.

పశ్చిమ రాజ్యాలతో ఇండియా సైనిక సంధి

దురాక్రమణ ప్రతిఘటనకు అవసరమని శ్రీ రత్నస్వామి సూచన

కాలికట్, జనవరి 12 — చైనా దురాక్రమణదారులను మన భూభాగం నుంచి తరిమివేయడానికి, ఇండియా పశ్చిమ రాజ్యాలతో సైనిక సంధిని కుదుర్చుకొనాలని స్వతంత్రపార్టీ నాయకుడు ప్రొఫెసర్ ఎమ్. రత్నస్వామి సూచించారు.

ప్రజాస్వామిక విధానాన్ని అనుసరిస్తున్న భారతదేశం అమెరికా, బ్రిటన్‌లతో ఎట్టి రాజకీయ షరతులకు లోబడనటువంటి సైనిక ఒడంబడికను చేసుకొనడంలో హాని లేదని ఆయ నన్నారు. ఇటువంటి ఒప్పందం ఫలితంగా ఇండియా తన సర్వసత్తాక ప్రతిపత్తిని విడనాడ నవసరం లేదని ఆయన వివరించారు.

తన ప్రతిపాదనను సమర్థిస్తూ, అమెరికా, బ్రిటన్‌ల మధ్యగల ఒడంబడికను ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు.

శ్రీ రత్నస్వామి మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఏ కమ్యూనిస్టు దేశమైనా తన పొరుగున వున్న దేశాలను కూడా కమ్యూనిస్టు దేశాలుగా మార్చేవరకు విశ్రమించదని ఉద్ఘాటించారు.

రైలుకోసం ఆర్థికమంత్రి పరుగు

ఫిరోజ్‌పూర్, జనవరి 11—కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ రైలును అందుకొనడానికై నిన్న అష్టరాలా పరుగెత్తవలసి వచ్చింది.

ఫిరోజ్‌పూర్ జిల్లాలోని మకాత్ స్టేషన్‌లో ఈ సంఘటన జరిగింది.

శ్రీ మురార్జీకి స్వాగతం చెప్పడానికై మకాత్ గ్రామస్థులు రైల్వే ప్లాట్‌ఫారంమీదనే ఒక వేదిక ఏర్పాటుచేసి, ఆయనను సత్కరించి అనంతరం ప్రసంగించ వలసిందిగా ఆయనను కోరారు.

అప్పటికే తాను బయలుదేరి వెళ్ళవలసిన రైలువేళ అయిపోగా ప్రసంగించడానికి వ్యవధి లేదని వారికి ఆర్థికమంత్రి నచ్చచెప్పడంలో మరికొన్ని నిమిషాలు గడచిపోయాయి.

ఇంతలో రైలురావడం ముందుకు కదలడం కూడా జరిగింది. వెంటనే శ్రీ మురార్జీ వేదికనుంచి దూకి రైలు దగ్గరికి పరుగెత్తారు.

అదృష్టవశాత్తు రైల్వే గార్డు ఆర్థికమంత్రినిచూసి రైలు ఆపించి ఆయనను జాగ్రత్తగా లోపలికి ఎక్కించారు.

"దేశాన్ని పటిష్ఠం చేయడం నేటి కర్తవ్యం"

మన పథకాలు ఇందుకు అనుగుణంగా వుండాలని శ్రీ కృష్ణమాచారి వివరణ

గౌహతి, జనవరి 11—దేశాన్ని పటిష్ఠం చేయాలన్నదే ప్రస్తుతం మన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల ప్రధాన లక్ష్యం కావాలని కేంద్ర మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ఉద్ఘాటించారు.

తన గౌరవార్థం గౌహతి పౌరులు ఏర్పాటు చేసిన సభలో శ్రీ కృష్ణమాచారి ప్రసంగిస్తూ ఇండియాపై చైనా దురాక్రమణ వల్ల మన ఆర్థికాభివృద్ధి విధానాన్ని మార్చుకొనవలసి వచ్చినదన్నారు.

ఏ పరిస్థితులలోను చైనావారిని మన భూభాగంనుంచి గెంటివేయడం తప్పదని. ఇందుకోసం మనం సర్వ విధాలా కృషి సాగించాలని అన్నారు.

శ్రీ కృష్ణమాచారి నేడు అస్సాంలోని కొన్ని ప్రాంతాలను విమానంనుంచి పరిశీలించారు.

తర్వాత ఆయన రాష్ట్ర ప్రభుత్వాధికారులతోను, సైనికాధికారులతోను ఇతర ప్రముఖులతోను చర్చలు జరిపారు.

తర్వాత గౌహతి పౌరులు ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ చైనా సవాల్‌ను ఎదుర్కొనడానికి వీలుగా ఒక్క అస్సాం మాత్రమేగాక, యావద్భారత దేశం పటిష్ఠం కావలసి వున్నదన్నారు.

ఇండియా ప్రభుత్వం అన్ని విధాలా అస్సాంకు అండగా వుండగలదని, ఆ రాష్ట్రాన్ని విడదీసేటి ప్రశ్న లేదని ఆయన చెబుతూ, ఈ సందర్భంలో కొన్ని వర్గాలవారు చేసిన దుష్ప్రచారాన్ని ఖండించారు.

రాజకీయ పరిస్థితిని ప్రభుత్వం సక్రమంగా గమనించలేదన్న విమర్శలకు శ్రీ కృష్ణమాచారి సమాధాన మిస్తూ చైనా యుద్ధానికి దిగగలదని ప్రభుత్వం భావించ లేదని, ప్రభుత్వ ప్రతినిధిగా తాను ఈ విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు.

శ్రీ ఆలీసబ్రీ న్యూఢిల్లీ పయనం

కయిరో, జనవరి 11—చైనా, భారత సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబోలో జరిగిన ఆలీన రాజ్యాల సభ ప్రతిపాదనలను గురించి శ్రీమతి సిరిమావోతో కలసి ఇండియా ప్రభుత్వానికి వివరించే నిమిత్తం ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ ఆలీసబ్రీ నేటిరాత్రి కయిరోనుంచి న్యూఢిల్లీకి బయలుదేరుతున్నారు.

ఆలీన రాజ్యాల ప్రతిపాదనలను సూత్రప్రాయంగా తాము ఆమోదించినట్టు చైనావారు బహిరంగంగా ప్రకటించారు.

అయితే కొలంబో ప్రతిపాదనలకు చైనావారు చెప్పే నిర్వచనం ఆలీన రాజ్యాల అభిప్రాయానికి అనుగుణంగా వున్నదా లేదా అన్న విషయాన్ని ప్రధాని నెహ్రూకు ఆలీసబ్రీ వివరించ వలసి వున్నదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ ఆలీసబ్రీ తనతోపాటు ప్రధాని నెహ్రూకు ప్రెసిడెంట్ నాసర్ పంపిన వ్యక్తిగత సందేశాన్ని కూడా తీసుకువెడుతున్నారట.

పాకిస్తాన్‌లో తిరిగి మార్షల్‌లా అమలు జరిగే ప్రమాదం

రహదార్ల మంత్రి హెచ్చరిక

ఢాకా, జనవరి 12—ఇటీవల రాజకీయ పక్షాల ప్రతిపాదించబడిన సవరణదాని లక్ష్యాన్ని సాధించలేకపోతే, తిరిగి తీవ్రమైన రూపంలో మార్షల్‌లాను ప్రవేశపెట్టవలసి వస్తుందని పాకిస్తాన్ రహదార్ల మంత్రి శ్రీ ఏ. సబూర్ హెచ్చరించారు.

రాజకీయవేత్తల విధ్వంసక కార్యకలాపాల వల్ల దేశం విచ్ఛిన్నం కాకుండా వివారించే నిమిత్తమే ఈ సవరణ చేయబడిందని ఆయన అన్నారు.

తమను ఎన్నుకున్న ప్రజలను ఇప్పటి పాకిస్తాన్ మంత్రులు ఎన్నటికీ నష్టపెట మంతరని ఆయన స్పష్టం చేశారు.

పాట్నాలో "విజయానికి ఓటు"

ఫిబ్రవరి 4 వ తేదీన ఏర్పాటు

పాట్నా, జనవరి 12— ఫిబ్రవరి 4 వ తేదీన ఇక్కడ "విజయానికి ఓటింగ్"ను ఏర్పాటు చేస్తున్నారు.

జాతీయ రక్షణ నిధికి విరాళాలను హెచ్చుగా సేకరించే నిమిత్తం బీహార్‌రాష్ట్ర భారత్ సేవక్ సమాజ్ ఈ ఓటింగును నిర్వహిస్తున్నది.

శ్రీ బెండి కూర్మన్న మరణం

శ్రీకాకుళంజిల్లా పరిషత్ అధ్యక్షులు

శ్రీకాకుళం, జనవరి 11—లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు, శ్రీకాకుళం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బెండి కూర్మన్న నేటి ఉదయం ఆరు గంటలకు మరణించారు.

శ్రీ కూర్మన్న అయిదు సంవత్సరాలుగా గుండె జబ్బుతో బాధపడుతున్నారు. రక్షణ నిధి వసూళ్ళకై ఇటీవల విరివిగా పర్యటనలు చేసిన కారణంగా ఆయన జబ్బు తిరగబెట్టింది.

విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన అక్కడే మరణించారు. ఈయన వయస్సు 50 సంవత్సరాలు.

ఈయన భౌతికకాయాన్ని స్వగ్రామమైన సీతాపురం తీసుకొనివెడుతున్నారు. శాసన సభ్యులు, అధికార, అనధికార ప్రముఖులు, జిల్లా పరిషత్ సిబ్బంది ఆయన భౌతిక దేహాన్ని కడసారి సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ కూర్మన్నకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

పెత్తందారు

ధరవరలు

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ. జనవరి 12—విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తిదారుల నుంచి కొన గోలువేయు లోకు ధరలు. ఒక క్వింటాల్ : 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు.

ధాన్యం

		కొత్తవి	పాతవి
సంబర్లు:	విజయవాడ రు.		44 00
	కాకినాడ	32-8	942-10
అక్కుర్లు:	విజయవాడ పాత		36 50
	కొత్త		—
	తాడేపల్లిగూడెం	32-24	34 84
	కొత్తవి		30 92
,,	కాకినాడ పాత		37-66
	కొత్తవి		32-66
,,	అముదాలవలస కొత్తవి		30-16
వన్న కృష్ణకాటుకలు :			
	తాడేపల్లిగూడెం		36-84
వన్నాలు :	అముదాలవలస కొత్తవి		31-66
మొలకొలుకులు :	నెల్లూరు		44-12

మిల్లు బియ్యం

సంబర్లు	విజయవాడ	రు.	74-00
,,	అముదాలవలస కొత్తవి		52-27
అక్కుర్లు :	విజయవాడ పాతవి		58-50
	కొత్తవి		—
,,	తాడేపల్లిగూడెం		56-76
	కొత్తవి		51-35
,,	కాకినాడ పాతవి		54-93
	కొత్తవి		48-23
,,	అముదాలవలస		49-71
వన్నకృష్ణకాటుకలు :			
,,	తాడేపల్లిగూడెం	54-05	62-16
సంబర్లు	కాకినాడ :	54-93	68-32
,,	చిత్తూరు		77-78
మొలకొలుకులు :	నెల్లూరు		70-00

వేరుశెనగ

కాయలు	విజయవాడ	రు.	62-50
,,	నంద్యాల		—
,,	ఆదోని		58 12
,,	విజయనగరం		52-32
పప్పు	విజయవాడ		85-00
,,	నంద్యాల		77-50
,,	ఆదోని		77-50
,,	విజయనగరం		76-67
నూనె	విజయవాడ		166-00
,,	నంద్యాల		153 00
,,	ఆదోని		151-80
,,	విజయనగరం		157-78

అపరాలు

కందులు :	విజయవాడ		40-00
,,	గుంటూరు		42-00
,,	అముదాలవలస		49-46
మినుములు:	విజయవాడ		72-00
,,	గుంటూరు		69-00
,,	అముదాలవలస		60-21
పెసలు:	విజయవాడ		46-00
,,	గుంటూరు నల్లవి		—
,,	,, పచ్చవి		45—00
,,	అముదాలవలస		60-53
శనగలు:	విజయవాడ		50—00

జొన్నలు

అనంతపురం		—
నంద్యాల		36—00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు.	50—00
మూడవరకం అనకాపల్లి		44—20
మొదటిరకం చిత్తూరు		66-66
మూడవ రకం ,,		56-32

జీడిపప్పు

వేటపాలెంలో

అమెరికన్ రకం	రు.	434-26
,, దేశవాళి		430-25
,, బద్దలు		380-30
,, మక్కలు		300-35

మిర్చి

జి. 2 మొదటిరకం :	రు.	375-00
జి. 2 రకం రెండువరకు గుంటూరు		350-00
తర్ల జి. రకం ,,		—

నెయ్యి

	వల్నాడు	దేశవాళి
గుంటూరులో	490-00	500-00

కొబ్బరికాయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ : రు.	185-00	212-00
పాలకొల్లు : ,,	160-00	210-00
రాజమండ్రి : ,,	145-00	195-00

పసుపు

దుగ్గిరాలలో :	కొమ్ములు రు	144-45
	కాస్పూరు	148-37
కడపలో :	కొమ్ములు	150-00
	దుంపలు	117-00

జనపనార

విజయనగరం	మొదటిరకం	58-95
	రెండవరకం	52-27
	మూడవరకం	46-92
అముదాలవలసలో	మొదటిరకం	57-33
	రెండవరకం	50-00
	మూడవరకం	44-00

బేతవోలు

వల్లగొండ జిల్లా బేతవోలు నెకండరీ పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన కొలవ త్రవ్వకం పనిచేసి తద్వారా లభించిన 30 రూపాయలు పంపారు. ఇంతకు ముందు ఈ పాఠశాల విద్యార్థులు శ్రమదానం ద్వారా 116 రూపాయలు సంపాదించి వున్నారు.

రు. 6 లక్షలతో తూర్పు గోదావరి మిగులు బడ్జెట్

జిల్లా పరిషత్ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జనవరి 12—తూర్పు గోదావరి జిల్లా పరిషత్ ఇటీవల ఇక్కడ సమావేశమై 1963-64 సంవత్సరానికి 6,33 220 రూపాయల మిగులు బడ్జెట్‌ను ఆమోదించారు.

బడ్జెట్‌లో నెక్కండరీ విద్యకు 39 లక్షల 27 వేల రూపాయలు, నెక్కండరీ పాఠశాల భవనాలకు 5 లక్షల 19 వేల రూపాయలు కేటాయించారు.

నాన్ సమితి ప్రాంతాలలోని రోడ్ల నిర్మాణం పూర్తి చేయడానికి లక్ష రూపాయలు కేటాయించారు.

పీరవల్లిపాలెం, బండారులంక ఆసుపత్రి భవనాల అభివృద్ధికి 35 వేల రూపాయలు కేటాయించారు

తుని, పిఠాపురం, రామచంద్రపురంలోని పెద్ద మార్కెట్లు అభివృద్ధి చేయడానికి 47 వేల రూపాయలు కేటాయించారు.

ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణానికి 1.23, 590 రూపాయలు కేటాయించారు. బేసిక్ విద్యకు 11 వేల రూపాయలు కేటాయించారు. హెల్త్ మ్యూజియంకు విరాళం యివ్వడానికి పదివేల రూపాయలు కేటాయించారు.

జిల్లాలో నిరహదార్లకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగులక్షల 81 వేల రూపాయలు మంజూరు చేస్తుందని భావింపబడుతున్నది.

బడ్జెట్ ప్రతిపాదనలను జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ టి. త్రయంబకం సమర్పించారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు. బడ్జెట్ అంతటా సర్వసభ్య సంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.

బందరులో వినియోగదార్ల సహకార సంఘం

నాన్-గెజిటెడ్ ఉద్యోగులచే ఏర్పాటు

బందరు, జనవరి 12—ఇక్కడ ప్రభుత్వోద్యోగులు ఇటీవల వినియోగదార్ల సహకార సంఘం ఏర్పాటు చేసుకొన్నారు. ఆ సందర్భంలో జరిగిన సభకు తూర్పు కృష్ణాజిల్లా నాన్. గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వి. రమణయ్య అధ్యక్షత వహించారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగులచే వినియోగదార్ల సహకార సంఘాలు ఏర్పాటు చేయబడుతున్న పరిస్థితులను శ్రీ వి. వి. యస్. సోమయాజులు వివరించారు

ఈ క్రింది వారితో డైరెక్టర్ బోర్డు ఎన్నికైనది.

శ్రీయుతులు కె. సింహాదలం. అధ్యక్షుడు, కె. యల్. ఛార్లెస్, ఉపాధ్యక్షుడు, జి. వి. రమణయ్య కార్యదర్శి, వి. వి ఎస్. సోమయాజులు, టి వీరాస్వామి, వి. వి నాగేశ్వరరావు యస్. చిట్టిబాబు, కె. వి. యస్ శర్మ, కె గోవిందరావు డైరెక్టర్లు

శ్రీ ఎం రామచంద్రరావును బిజినెస్ మేనేజర్‌గా నియమించారు.

రక్షణ నిధికి కుమారి కమల నాట్య ప్రదర్శనలు

ఆంధ్రప్రదేశ్‌లో మూడుచోట్ల ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 12—ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రక్షణ మండలి ఆహ్వానాన్ని పురస్కరించుకొని, కుమారి కమల రాష్ట్రంలో రక్షణ నిధి సహాయార్థం మూడు నృత్య ప్రదర్శనలు యివ్వడానికి అంగీకరించినది.

జనవరి 16 వ తేదీన విజాయవాడ, 18 మహబూబ్‌నగర్, 22 వ తేదీన గుంటూరులో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

విజాయవాడ ప్రదర్శన గవర్నర్ శ్రీ యస్. యం. శ్రీనివాస్ సమక్షంలో జరుగుతుంది.

నర్సరావుపేటలోని నాగార్ టాకీస్‌లో "గుండమ్మ కథ" చిత్రం శతదినోత్సవాలు జరిగిన సందర్భంలో తీసిన ఫొటో

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, జనవరి 12—నంద్యాల సబ్-కలెక్టర్ శ్రీ టి. పద్మనాభన్‌కు జనవరి 10 వ తేదీ నుంచి 42 రోజులు సెలవు మంజూరు చేశారు.

రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్సు జనరల్ మేనేజర్ శ్రీ సయ్యద్ అమజద్ అలీఖాన్‌కు రెండునెలలు సెలవు మంజూరు చేశారు.

శ్రీ కె. ఎ. అన్వారీని విశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. శ్రీ సయ్యద్‌గౌస్‌ను డిప్యూటీ కలెక్టర్‌గా తగ్గించారు.

శ్రీ యుతులు ఐ. రంగాచార్యులు, వి రామమూర్తి వి. సోమసుందరం లను సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటులుగా నియమించారు

శ్రీ టి గోపయ్యను గుంటూరు జిల్లాలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటుగా నియమించారు

శ్రీ కె. వి వి. సుబ్రహ్మణ్యంను సెలవు నుంచి తిరిగి వచ్చాక కర్నూలు (తూర్పు) పోలీసు సూపరింటెండెంటుగా నియమించారు

శ్రీ ఎం. ఎ. షఫీఉల్లాఖాన్ సెలవు నుంచి తిరిగి వచ్చాక మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ సూపరింటెండెంటుగా నియమించారు.

శ్రీ యన్. భవానిని సూపరింటెండెంట్ ఇంజనీర్ (అపరేషన్, తెలంగాణ కు బదిలీ చేశారు.

శ్రీ సి ఆర్. రెడ్డిని తెలంగాణ సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరేషన్) గా బదిలీ చేశారు.

శ్రీ ఎ శంకరరెడ్డిని కేంద్ర న్యాయశాఖలో ఆరుమాసాలు శిక్షణకు పంపారు.

తిరిగి ఉత్తర్వులు అందేవరకు శ్రీ రాజేశ్వర పట్నాయక్ వరంగల్ రీజినల్ కో ఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు.

శ్రీ కె జె వెంకోబారావు మెదక్ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ అదనపు బాధ్యతలు కూడా స్వీకరిస్తారు.

శ్రీ ఎ సుబ్బారావు (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ను సెలవు అనంతరం విజయవాడ స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ డివిజన్‌కు బదిలీ చేశారు.

శ్రీ ఎం. సి. తిరునారాయణను హైదరాబాద్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ ఆఫీసులో గార్డింగ్స్ డిప్యూటి డైరెక్టర్‌గా బదిలీ చేశారు.

జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ శాఖలో అసిస్టెంటు సెక్రటరీలు శ్రీ యస్. నారాయణ, శ్రీ యం. యస్. భారతిలను 1962 డిసెంబర్ 31 తేదీ నుంచి సూపరింటెండెంట్లుగా తగ్గించారు.

శ్రీ సి. అప్పారావు, శ్రీ టి. రాజగోపాల్ లను సూపరింటెండెంట్లుగా తగ్గించారు

శ్రీ యస్. ఎ. జోసెఫ్‌ను కృష్ణా జిల్లా పోలీస్ సూపరింటెండెంటు పర్సనల్ అసిస్టెంటుగా బదిలీ చేశారు.

శ్రీ యన్. రాజారాంను సూపరింటెండెంటు ఆఫ్ పోలీస్‌కు పర్సనల్ అసిస్టెంటుగా బాయ పరిచారు.

శ్రీ అహ్మద్ అలీ సయీద్‌ను సెలవు అనంతరం తిరిగి నెల్లూరు జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీ గోపాల కృష్ణారావును బోర్డు ఆఫ్ రెవెన్యూలో అసిస్టెంటు సెక్రటరీగా బదిలీ చేశారు.

శ్రీ కె. ఎస్. రెడ్డిని షీప్ అండ్ వూల్ ప్రొడక్షన్ స్కీములో ప్రొబేషన్ ఫీల్డ్ ఆఫీసరుగా నియమించారు. ఈ నియామకం 1960 జనవరి 29 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

శ్రీ ఎ. సూర్యప్రకాశరావును ప్రొబేషన్ స్పెషల్ ఆఫీసర్ (అర్థ ఫిషియల్ ఇన్ సెమనేషన్) గా నియమించారు. ఈ నియామకం 1956 అక్టోబరు 23 నుంచి అమలులోకి వస్తుంది

శ్రీ ఎస్ శ్రీనివాసరావును ప్రొబేషన్ సూపరింటెండెంటు (షీప్ ఫారం)గా నియమించారు. ఈ నియామకం 1959 అక్టోబరు 5 నుంచి అమలులోకి వస్తుంది.

శ్రీ వి. దశరథరామయ్యను గోశాల డెవలప్‌మెంటు ఆఫీసర్‌గా నియమించారు ఈ నియామకం 1959 జనవరి 7 వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

శ్రీ కె వి. రామవరావును చింతపల్లి సబ్ డివిజన్‌లో అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజనీరుగా బదిలీ చేశారు.

శ్రీ ఎం సుందర్‌సింగ్‌ను శ్రీకాకుళంజిల్లా గుమ్మలక్ష్మీపురం ఏజన్సీ ప్రాంతానికి అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజనీర్‌గా బదిలీ చేశారు.

శ్రీ వి వి యల్. నరసింహరాజును బాపట్లలో అసిస్టెంటు అగ్రికల్చరల్ కెమిస్ట్ (మాగ్నిమైజేషన్ స్కీమ్)గా బదిలీ చేశారు

శ్రీ మహమ్మద్ హుస్సేన్‌ను అసిస్టెంటు ఎ.టి.మోటజిస్ట్‌గా వరంగల్ బదిలీ చేశారు

శ్రీ అర్ యల్ నరసింహంను ఢిల్లీ నుంచి తిరిగి వచ్చాక అనకాపల్లి షుగర్ కేన్‌రిసెర్చ్ స్టేషన్‌లో అసిస్టెంటు కెమిస్ట్‌గా నియమించారు.

శ్రీ ఎం. వి. రామారావును ఓ గోలులో సొయిల్ కెమిస్ట్‌గా బదిలీచేశారు.

డాక్టర్ ఎ ఎం. గైనుద్దీన్ అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (హెల్త్ ఎడ్యుకేషన్) అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తాడు.

డాక్టర్ కాజా అజీజుల్లా షరీఫ్ వరంగల్ రీజినల్ అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (జనరల్) బాధ్యతలు కూడా చూస్తారు.

శ్రీ సి. జానకిరామయ్యను తాత్కాలికంగా కరీంనగర్ రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీ యం. ఎల్లప్ప సెలవు నుంచి తిరిగి వచ్చాక అనంతపురం రిజిస్ట్రార్‌గా నియమించారు.

శ్రీ డి. పాంచజన్యదేవ్‌ను ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్సు కార్యాలయంలో సర్‌ఛార్జి స్పెషల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు.

శ్రీ డి.ఎం. కెల్లీని హైదరాబాద్ జిల్లా రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు.

శ్రీ టి. హెచ్. రంగారావుకు 60 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ కె. శంకర్‌లాల్‌ను, శిక్షణ పూర్తి చేసుకొని నాగపూర్‌నుంచి తిరిగి వచ్చాక, హైదరాబాద్ జిల్లా ఫైర్ ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీ యం. యం. అన్వారీని లేబర్ ఆఫీసర్‌గా వరంగల్ బదిలీ చేశారు. ఆయన ఖమ్మం లేబర్ ఆఫీసర్ బాధ్యతలు కూడా నిర్వహిస్తారు.

శ్రీ వై. పద్మనాభంను తాత్కాలికంగా లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ ఇంజనీరింగ్ సర్వీసుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బదిలీ చేశారు.

శ్రీ వై. వి. యన్. చార్యులను హైదరాబాద్ సిటీ కాలేజి హైస్కూలులో గెజిటెడ్ అసిస్టెంటుగా బదిలీ చేశారు.

శ్రీ రాయిజ్ అహమ్మద్‌ను ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ ఫుల్ మెంబరుగా నియమించారు ఈ నియామకం 1961 అక్టోబరు 9 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది

శ్రీ కె. గోవింద విశ్వేను చిత్తూరు జిల్లాలోను, శ్రీ వై. రాజారాయుడును విశాఖపట్నం జిల్లాలోను, శ్రీ జి వెంకటరామన శ్రీకాకుళం జిల్లాలోను సెకెండ్ క్లాసు మేజిస్ట్రేటుగా నియమించారు

శ్రీ మహమ్మద్ మొహిద్దీన్‌ఖాన్‌ను 1962 డిసెంబరు 20 వ తేదీ నుంచి 20 రోజులు సెలవు మంజూరుచేశారు.

శ్రీ జి. లక్ష్మీనాథయణను తాత్కాలికంగా అసిస్టెంటు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ స్టాంప్సుగా (హైదరాబాద్) నియమించారు.

శ్రీ ఎం. ఎ అరుణాచలం 1963 జూన్ 17 వ తేదీన, శ్రీ హోమి బి వ తేదీ 1963 సెప్టెంబరి 27 వ తేదీన, శ్రీ డి. రామయ్య 1963 జూన్ 29 వ తేదీన, శ్రీ కె నరసింహం 1963 జూలై 14 వ తేదీన, శ్రీ సి నారాయణప్ప 1963 జూన్ 30 వ తేదీన పదవీ విరమణ చేస్తారు.

శ్రీ వై. పద్మనాభంను సెలవునుంచి తిరిగి వచ్చాక హైదరాబాద్ జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమించారు.

శ్రీ కె వి. సూర్యనారాయణమూర్తిని తాత్కాలికంగా ఆదిలాబాద్ జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా నియమించారు.

శ్రీ బి. రాజగోపాల్‌ను ప్లానింగ్ అండ్ లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ శాఖలో అక్కౌంట్స్ ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీ యల్. కేశవరెడ్డిని సూపరింటెండెంటుగా తగ్గించారు.

డాక్టర్ ఎ. గోపాల కిషన్‌ను రీజినల్ న్యూట్రిషన్ హెల్త్ ఆఫీసర్‌గా కర్నూలు బదిలీ చేశారు

డాక్టర్ జె. నరసింగరావును విజయనగరం మునిసిపల్ హెల్త్ ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీ ఎ. ఆర్. సత్యనారాయణరావును సెలవునుంచి వచ్చాక ఏలూరులో సూపరింటెండింగ్ ఇంజనీర్ (హైవేస్)గా నియమించారు.

శ్రీ యస్. శ్రీనివాసరావును షీప్ ఫారంలో తాత్కాలిక సూపరింటెండెంటుగా పెనుకొండ బదిలీ చేశారు.

శ్రీ జి వి. నారాయణమూర్తిని వూల్ టెక్నలాజికల్ లేబరేటరీలో తాత్కాలిక సూపరింటెండెంటుగా రాజేంద్రనగర్ బదిలీ చేశారు.

శ్రీయుతులు వై. వి సత్యనారాయణ 1963 మే 4 వ తేదీన, షేక్ మీరాన్ జూన్ 18 వ తేదీన, టి. ఎ. గురుమూర్తి మే నెల 31 వ తేదీన, బి. సూర్యనారాయణరావు జూన్ 30 వ తేదీన, జి వి సుబ్బయ్య చౌదరి జూన్ 30 వ తేదీన, డి రామచంద్రారెడ్డి జూన్ 30 వ తేదీన పదవీ విరమణ చేస్తారు.

పిఠాపురం పంచదార ఫ్యాక్టరీ

ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, జనవరి 12—శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ రావు భావన్న ఇటీవల ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. జలరామరెడ్డిని కలుసుకొని పిఠాపురం పంచదార ఫ్యాక్టరీ ప్రస్తుత పరిస్థితి వివరించారు.

యజమానులు, రాష్ట్ర ప్రభుత్వానికి 14 లక్షల రూపాయలు, చెరుకు ఉత్పత్తిదార్లకు ఆరు లక్షల రూపాయలు బకాయి పడివున్నారు. అందుచే ఏ పరిస్థితిలోనైనా ఫ్యాక్టరీ మూతపడుతుందేమోనని కార్మికులు చెరుకు ఉత్పత్తిదారులు ఆందోళన చెందుతున్నారని శ్రీ ఇస్మాయిల్, శ్రీ భావన్న ముఖ్య మంత్రికి వ్యవసాయ మంత్రికి వివరించారు.

యజమానులు బకాయి చెల్లించడానికి, ప్రభుత్వం తగిన వ్యవధి ఇచ్చిందని ముఖ్యమంత్రి, వ్యవసాయమంత్రి శాసన సభ్యులకు తెలియజేశారు. అయితే యజమానుల నుంచి ఇంతవరకు ఎటువంటి సంజాయిషీ రాలేదని చెప్పారు.

చెరకు ఉత్పత్తి దారుల ప్రయోజనాలను కాపాడుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఏ పరిస్థితిలోను ఫ్యాక్టరీ మూయరాదు జరగదని ముఖ్యమంత్రి శాసన సభ్యులకు హామీ ఇచ్చారు.

రాజమండ్రిలో శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి వర్ధంతి

రాజమండ్రి, జనవరి 12—కవి సార్వభౌమ, స్వర్గీయ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ద్వితీయ వర్ధంత్యుత్సవం ఇటీవల ఇక్కడ శ్రీ వీరేశలింగం టౌన్ హాల్‌లో జరిగింది.

డాక్టర్ టి కనకరాజు ఎం ఎల్. సి అధ్యక్షత వహించారు.

నిజామాబాద్‌లో ఉపాధ్యాయులసమ్మె

ప్రభుత్వం కలగజేసుకోవాలని శ్రీ రాఘవాచారి విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 12—ఉపాధ్యాయులు కిరువుతత్వాన్ని జీతం స్కేలులో విలీనం చేయడానికి నిరాకరించిన దుకు నిరసనగా నిజామాబాద్‌లోని ఆదర్శ హిందీ విద్యాలయం ఉపాధ్యాయులు జనవరి రెండవ తేదీ నుంచి పనికి హాజరు కావడం లేదని శ్రీ వి. వి రామచారి ఎం ఎల్ సి ఇటీవల ఇక్కడ వెల్లడించారు. శ్రీ రామవాచారి ఒక ప్రకటనలో ఇలా వివరించారు:

"విద్యాశాఖ డైరెక్టర్ జారీచేసిన సర్క్యులర్‌లో పాఠశాలలు స్కేలు కొత్తస్కేలుకు సమర్పించిన తేదీ ఎయిడెడ్ పాఠశాల యజమానులు తమ పరిధులనుంచి చెల్లించాలని తెలియజేశారు. దానితో యజమానులు పాత స్కేళ్ళను ఇవ్వడానికి నిర్ణయించారు. ఉపాధ్యాయులు అందుకు నిరసనగా గత నవంబర్ నెలనుంచి జీతాలు తీసుకోవడం లేదు. దానితో యజమానులు ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షునికి ఉద్యోగానికి ఉద్వాసన చెబుతూ నోటీసు ఇచ్చారు.

"యజమానుల వైఖరికి నిరసనగా ఉపాధ్యాయులు పనికి హాజరు కావడంలేదు. సంఘం కార్యదర్శి ఈ సమస్య వెంటనే పరిష్కారం కాలేకపోతే నిరాహార దీక్ష జూనదానికి నిశ్చయించారు."

ఈ సందర్భంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కారం చేయాలని శ్రీ రామవాచారి విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నం లయన్సు క్లబ్బు సమావేశం

విశాఖపట్నం, జనవరి 12 — స్థానిక లయన్సు క్లబ్బువారు ఇటీవల ఇక్కడి ఇండియా మేథమేటికల్ సొసైటీ వారికి సన్మానం చేశారు.

డాక్టర్ పి. నరసింహారావు అధ్యక్షత వహించి లయన్సు క్లబ్ ఆశయాలను వివరించారు. జాతీయ రక్షణనిధికి క్లబ్ తరపున ఆయన మొదటిదఫాగా 1116 రూపాయలకు చెక్కును సమర్పించారు.

నిత్య జీవితంలో గణితశాస్త్ర ప్రభావంపై ప్రొఫెసర్ ఎ. నరసింగరావు ప్రసంగించారు.

డాక్టర్ యల్. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

తూర్పు రైల్వే మజ్దూర్ సంఘం మూడు రోజుల వార్షిక సాధారణ సమావేశం జనవరి 19 వ తేదీనుంచి పోర్బందర్‌లో జరుగుతుంది.

నాలుగు కాళ్ళ కోడిపిల్ల

మహబూబాబాద్, జనవరి 12—నర్సంపేట తాలూకా అమీనాబాద్ గ్రామంలో ఒక కోడి 12 పిల్లలు పొదిగింది. అందులో ఒకటి చాల పెద్దదిగా ఉంది. దానికి నాలుగు కాళ్ళు ఉన్నాయి. పరిసర గ్రామాల ప్రజలను ఈ చోద్యం విశేషంగా ఆకర్షిస్తున్నది.

"భారత్ సేవక్"

భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన త్వరలో కొత్త మాసపత్రిక ప్రచురణ

హైదరాబాద్, జనవరి 12— హైదరాబాద్‌నుంచి "భారత్ సేవక్" అనుపేర ఒక తెలుగు మాస పత్రికను ప్రచురించడానికి ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక్ సమాజ్ పాలక వర్గం నిర్ణయించింది

పంచవర్ష ప్రణాళికల అమలుకు ప్రజాశక్తిని సమీకరించడం, దేశ రక్షణ కార్యకలాపాలకై జాతిని సమాయత్త పరచడం మొదలగు రంగాలలో ఈ పత్రిక కృషి సల్పగలదు. ప్రథమ సంచిక 1963 జనవరి 26 వ తేదీన రిపబ్లిక్ దినోత్సవంనాడు వెలువడుతుంది.

రచయితలు, రక్షణ సంఘాలు, సంస్థలు తమ తమ రచనలను, కార్యకలాపాలను "ఎడిటర్, భారత్ సేవక్ సమాజ్, దోమలగూడ, హైదరాబాద్"కు పంపవలసిందిగా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఆర్. సుల్తాన్ తెలియజేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లాలో రు. 22 లక్షల రక్షణ పత్రాల అమ్మకం

మార్చి నెలాఖరులోగా

హైదరాబాద్, జనవరి 12— మార్చి నెలాఖరులోపు నిజామాబాద్ జిల్లాలో 22.5 లక్షల రూపాయల విలువగల రక్షణ సర్టిఫికెట్లను విక్రయించాలని నిర్ణయించినట్లుగా జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. నటరాజన్ తెలియజేశారు.

కుమారి కమల భరతనాట్య ప్రదర్శనలను ఏర్పాటుచేసి రక్షణ నిధిని సేకరించాలని సంకల్పించినట్లుగా కూడా ఆయన చెప్పారు.

ఆకాశవాణి

సోమవారం, జనవరి 14

(శక 1884 పుష్య 24)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 దేశ రక్షణ, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే), 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ 7.30 త్యాగరాజకృతి సమ్మాన్యం రాధ, జయలక్ష్మి, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 త్యాగరాజ ఉత్సవము (మద్రాస్‌నుంచి రిలే). 9-05 త్యాగరాజ ఉత్సవము, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 నేదునూరి కృష్ణమూర్తి, 1-30 భక్తి గీతాలు, 1-50 తెలుగులో వార్తలు, 3-00 ఆరాధన సంగీత రూపకము రచన, నిర్వహణ: బందా కనకలింగేశ్వరరావు, 4-00 నవరంగిణి-సంక్రాంతి-స్త్రీల ప్రత్యేక సంగీత నృత్య కార్యక్రమం; సమర్పణ: శ్యామసుందరి, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 త్యాగరాజ ఉత్సవం (మద్రాస్ నుంచి రిలే), 8-30 ఆంగ్ల ప్రసంగం, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు. 9-30 రామదాసు నాటిక సమర్పణ: నల్ల రామమూర్తి. బృందము 10-30 ఆంగ్లంలో ప్రత్యేక వార్తలు, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (విజయవాడ నుంచి రిలే), 6-35 కార్యక్రమ వివరణ. 6-40 దేశ రక్షణ, 6-45 భక్తిరంజని. 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ. 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ పూర్వికల్యాణి. 7-45 ఆ. బాదాస్ ఆస్టేఖయాల్, 8-00 ఆంగ్లమున వార్తలు. 8-30 మల్లికార్జున్ మన్సూర్: ఖయాల్, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే). 1-00 కె. ఆర్ సుబ్రహ్మణ్య అయ్యర్, 1-30 వయోలిన్: ఏలయ విద్వాంసుడు, 1-50 తెలుగులో వార్తలు, 3-00 విజయవాడ వలె, 4-00 నవరంగిణి సంగీత నృత్య కార్యక్రమము (విజయవాడ నుంచి రిలే). సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు, 7-45 హైదరాబాద్ బి వలె, 8-30 ఆంగ్ల ప్రసంగం 8-40 హైదరాబాద్ బి వలె, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 శంకర్‌రావ్ సితార్, 9-45 మద్రాస్ వలె, 10-00 విజయవాడ వలె, 10-30 ఆంగ్లంలో ప్రత్యేక వార్తలు, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-40 దేశ రక్షణ, 8-00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 4-00 హైదరాబాద్ బి వలె, సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 విజయవాడ వలె, 8-30 హైదరాబాద్ ఎ వలె, 8-40 సంగీత కచేరీ, 8-55 హైదరాబాద్ ఎ వలె, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వ

ప్యాసింజర్ రైలుతో ట్రక్కు డీ

బారబాంకివద్ద దుస్సంఘటనలో నలుగురి మరణం

బారబాంకి జనవరి 11—సుల్తాన్ పూర్ వెళ్ళే ప్యాసింజర్ రైలు నేటి ఉదయం బారా గ్రామం సమీపంలో రైల్వే క్రాసింగ్‌వద్ద ఒక ట్రక్కును డీకొని నలుగురు మరణించారని, మరి 14 మంది గాయపడ్డారని తెలుస్తున్నది. వారిలో పదిమంది తీవ్రంగా గాయపడ్డారు. లక్నో - సుల్తానాపూర్ రైల్వే సెక్షన్‌లో త్రివిడ్జిగంజ్ - హైదర్‌గంజ్‌ల మధ్య ఈ ప్రమాదం జరిగింది.

రైల్వేలైనుకు సమీపంలో పడిపోయిన ఒక చెట్టును తీసికొని వెళ్ళడానికై వస్తున్న ఈ ట్రక్కులో పద్దెనిమిది మంది వున్నారని ఇక్కడకు అందిన వార్తవల్ల తెలుస్తున్నది. ఈ ప్రమాదంలో ట్రక్కు పూర్తిగా ధ్వంసమై పోయింది.

బారబాంకి జిల్లా మెజస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంట్, సివిల్ సర్జను వెంటనే ఈ ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్ళారు.

లక్నో నుంచి వెళ్ళిన ఒక రైలు తీవ్రంగా గాయపడిన వ్యక్తులను చికిత్సకై లక్నో తీసుకొని వెళ్ళింది.

ఈ ప్రమాదంలో స్వల్పంగా గాయ పడిన నలుగురిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు.

ప్యాసింజర్ రైలుతో ట్రక్కు డీ

భోపాల్‌వద్ద సంఘటనలో ఒకని మృతి : ఇద్దరికి గాయాలు

బొంబాయి, జనవరి 12—భోపాల్‌కు 26 కిలో మీటర్ల దూరంలో ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద మొన్న మధ్యాహ్నం ఒక ప్యాసింజరు రైలు ట్రక్కును డీకొని, ట్రక్కు డ్రయివరు మరణించాడని, ట్రక్కులోని మరి ఇద్దరు గాయపడ్డారని తెలుస్తున్నది.

పశ్చిమ రైల్వే ప్రధాన కార్యాలయం నేటి సాయంకాలం ఒక పత్రికా ప్రకటన చేస్తూ, రైలులోని ప్యాసింజర్లు రైల్వే సిబ్బందిలో ఎవరికీ ఈ ప్రమాదంలో గాయాలు తగులలేదని తెలియజేసింది. ఈ ప్రమాదం పాంగ్ స్టేషన్‌కు సమీపంలో జరిగింది, రైలుపెట్టెలేవీ పట్టాలు తొలగిపోలేదు.

గాయపడిన ట్రక్కు క్లీనరు, మరొక కార్మికునికి రైలులోని గార్డు ప్రథమ చికిత్స చేశారు, వారిద్దరినీ అదే రైలులో నెహారీతీసుకొనివచ్చి అక్కడి ఆసుపత్రిలో చేర్చారు.

సోనేపట్ సమీపంలో కారు ప్రమాదం

ఒకని మృతి

చండీఘర్, జనవరి 12 — పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ జియాన్ సింగ్ కిష్లాన్ మొన్న సోనేపట్ సమీపంలో జరిగిన జీపుకారు ప్రమాదంలో గాయపడ్డారు.

ఈ ప్రమాదంలో శ్రీ కిష్లాన్ పూయను మరణించాడు. మరి ఇద్దరికి గాయలు తగిలినవి.

అగ్ని ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

బర్ద్వాన్‌వద్ద దుస్సంఘటన

బర్ద్వాన్, జనవరి 11 — ఇక్కడకు 20 మైళ్ళ దూరంలో వున్న నషి గ్రామ గ్రామంలో గత రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో ఒక స్త్రీతో సహా ముగ్గురు మరణించారని నే డిక్కడకు అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

ఈ అగ్నిప్రమాదంలో తొమ్మిది పశువులు కూడా మండించాయని, పది పూరిండ్లు దగ్ధమైపోయాయని ఆ వార్త తెలిపింది.

ఈ సంఘటనలో గాయపడిన ఇద్దరిని బర్ద్వాన్ ఆసుపత్రిలో చేర్చారు.

ఇండియాకు అమెరికా సహాయ కార్యక్రమం

చైనాదాడి దృష్ట్యా పునఃపరిశీలించాలని సెనెట్ ఉపసంఘంలో డీన్‌రస్క్ సూచన

కాంగో సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి అవకాశాలు పెరిగినవని ప్రకటన

వాషింగ్టన్, జనవరి 12 — ఇండియాకు తాను అందజేస్తున్న సహాయ కార్యక్రమాన్ని దానిపై చైనా దాడిజరిపిన దృష్ట్యా అమెరికా క్షుణ్ణంగా పునఃపరిశీలించడం అవసరమని విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ సూచించారు.

అమెరికా సెనేట్‌లో విదేశాంగ వ్యవహారాల ఉపసంఘంలో ప్రపంచ పరిస్థితిని సమీక్షిస్తూ రస్క్ పైసూచన చేసినట్టు సెనేటర్స్ వెల్లడించారు.

అయితే, ఇండియాకు భారీఎత్తున సహాయం చేసే నిమిత్తం కాంగ్రెసుకు కొత్త పథకాన్ని సమర్పించే ఉద్దేశం కెనెడీ పభుత్వానికి వున్నట్టు రస్క్ సూచించలేదని కూడా వారు తెలియజేశారు.

డీన్‌రస్క్ ఈ కింది విధంగా చెప్పారని విదేశాంగ వ్యవహారాల ఉపసంఘ చైర్మన్ విలియమ్ ఫుల్‌బ్రైట్ వివరించారు:

"ఇండియాలో ప్రస్తుత పరిస్థితి సైనికం గాను, పౌర రక్షణ కార్యకలాపాల విషయంలోను ప్రోత్సాహకరంగా వుంది."

కాంగో సమస్య పరిష్కారావకాశాలు

కాంగో సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి లోగడకంటె ఇప్పుడు ఎక్కువ అవకాశాలు వున్నవని తాను భావిస్తున్నట్టు డీన్‌రస్క్ అమెరికా సెనేట్ ఉపసంఘంలో చెప్పారు.

కాంగో సమాఖ్యలో షోంబే కటాంగా నాయకుని పాత్ర నిర్వహించాలని కూడా రస్క్ చెప్పినట్టు ఆ ఉపసంఘం సభ్యులు పేర్కొన్నారు.

ఆ సమావేశంలో డీన్ రస్క్ యూరోపియన్ సమష్టి మార్కెట్, ఇండియా, పాకిస్తాన్, కెనెడీ, మాక్మిలన్‌లు జరిపిన సంభాషణలు గురించికూడా ప్రస్తావించారు

క్యూబా విషయంలో అమెరికా వైఖరి ఏమిటని ప్రశ్నించగా క్యూబాపై అమెరికా విధించిన ఆర్థిక, రాజకీయ ఆంక్షలు కొనసాగుతాయని రస్క్ చెప్పినట్టు ఫుల్‌బ్రైట్ పేర్కొన్నారు.

క్యూబానుంచి రష్యా తన రాకెట్లను అన్నింటిని ఉపసంహరించుకొన్నదని రస్క్ చెప్పినట్టు చాలామంది సెనేటర్లు తెలియజేశారు. కొన్ని ప్రశ్నలకు రస్క్ సంతృప్తికర మైన సమాధాన మివ్వలేదని ఒక సభ్యుడు మాత్రం వెల్లడించారు.

క్యూబా ఇప్పటికీ కమ్యూనిస్టులకు బలీయమైన స్థావరమని, అక్కడ నుంచి రష్యా పూర్తిగా రాకెట్ స్థావరాలను తొలగించినట్టు అమెరికాకు ఎట్టి హామీ లేదని ఎవర్లికిన్ సెనేటర్ జార్జి అయికెన్ అన్నారు.

క్యూబాలో 17 వేలమంది రష్యన్ సైనికులు వున్నారని, ఇది ఆందోళనకరమని కూడా అయికెన్ చెప్పారు.

అధ్యక్షభవనంలో ఈ సైనికుల సంఖ్య తగ్గుతుందని కెనెడీ ప్రభుత్వం ఆశిస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

యూరోపియన్ సమష్టి మార్కెట్‌ను గురించి రస్క్ చేసిన వ్యాఖ్యానాలను గురించి సెనెటర్స్ వివరించలేదు.

గూడ్సుబండితో లారీ ఢీకొనగా ఒకని మృతి

గ్వాలియర్, జనవరి 12— ఇక్కడకు 12½ మైళ్ళ దూరంలో వున్న బమోర్గాన్ రైల్వేస్టేషన్ సమీపంలో నిన్న ఒక గేటు వద్ద గూడ్సు రైలుతో లారీఢీకొనడం వలన గూడ్సు ఇంజన్ పట్టాలు తప్పింది. లారీ డ్రైవర్ ఈ ప్రమాదంలో మరణించాడు.

మరొక వ్యక్తికి గాయాలు తగిలాయి

రెండుగంటలపాటు రాకపోకలకు అంతరాయం కలిగింది.

మద్రాసులో స్వామి వివేకానంద శత జయంత్యుత్సవాలు

కేంద్ర ఆర్థిక మంత్రిచే ప్రారంభోత్సవం

మద్రాసు, జనవరి 12—స్వామి వివేకానంద శతజయంతి ఉత్సవాలను కేంద్ర మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ 20 వ తేదీన లాంఛనంగా ప్రారంభిస్తారు.

శతజయంత్యుత్సవాల సందర్భంలో బీదలకు అన్నదానం చేస్తారు. వేదాధ్యయనం, భక్తి రసపూరిత గేయాల గానం కూడా చేస్తారని శతజయంత్యుత్సవ సంఘం కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

వివేకానంద ఫౌండేషన్

శతజయంత్యుత్సవ చిహ్నంగా బొంబాయిలో ఏర్పాటు

బొంబాయి, జనవరి 12—స్వామి వివేకానంద శతజయంతి చిహ్నంగా "వివేకానంద ఫౌండేషన్" ను ఏర్పాటు చేయనున్నట్టుమహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ శాంతిలాల్‌షా నిన్న పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ చెప్పారు.

మహారాష్ట్రలో స్వామి వివేకానంద శతజయంత్యుత్సవాల నిర్వహణకు ఏర్పడిన సంఘానికి ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నడవార్ అధ్యక్షులు.

శత జయంతి కార్యక్రమాలను మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ లాంఛనంగా 19వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడయార్ అధ్యక్షత వహిస్తారు.

వివేకానంద శత జయంత్యుత్సవాలు

జమండ్రిలో జిల్లా స్థాయిలో సమితి ఏర్పాటు

"ఆంధ్రజ్యోతి" (విలేకరి)

రాజమండ్రి, జనవరి 12 — స్వామి వివేకానంద శతజయంతి మహోత్సవాల నిర్వహణకు తూర్పుగోదావరి జిల్లా సమితిని ఏర్పాటుచేశారు.

డాక్టర్ పోదూరి రామమూర్తి ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఈక్రింది వారితో సమితిని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు పైడా వెంకటనారాయణ (అధ్యక్షులు) తన్నీరు బుల్లెయ్య (ఉపాధ్యక్షులు), డాక్టర్ పోదూరి రామమూర్తి (పథక కార్యదర్శి), ముళ్ళపూడి సూర్యనారాయణ, బుద్ధవరపు వెంకట రత్నం (సంయుక్త కార్యదర్శులు), శేఠ్ సంపత్కుమార్ బాగ్ (కోశాధికారి). జి. వి. యల్ నరసింహారావు (సంఘటన కార్యదర్శి).

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 27 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

జనవరి 17 నుంచి 31 వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి

హైదరాబాద్‌లోని కలప డిపోలు

నగర పరిసరాలలోకి తరలింపు ప్రతిపాదనల పరిశీలన

హైదరాబాద్, జనవరి 12—ప్రస్తుతం నగరం మధ్యభాగంలోగల కలప డిపోలు, మిల్లులు, డాల్ మండీలను నగర పరిసరాలలోకి తరలి దాలనే ప్రతిపాదనను హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిశీలిస్తున్నది.

1958 లో కార్పొరేషన్ ఆమోదించిన తీర్మానం ప్రకారం పర్యటన గైకొనాలని కమీషనర్ స్థాయి సంఘాన్ని అభ్యర్థించారు

మీర్‌జుమ్లా చెరువు లోతట్టు ప్రాంతం ఈ మిల్లులను కలప డిపోలను ఏర్పాటు చేయవచ్చునని కూడా కమీషనర్ సూచించారు.

చర్మ శుద్ధి కేంద్రాలనుకూడా నగరం వెలవలికి తరలించాలనే ప్రతిపాదనలను కూడా కమీషనర్ సూచించారు.



హైదరాబాద్‌లో మొన్న గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీ నవాజ్ జంగ్ అఖిలభారత చిత్రకళా ప్రదర్శనాన్ని ప్రారంభించినప్పటి ఫొటో

చైనా పట్ల ప్రాగ్ వైఖరి

ఇండియాతోయుద్ధం ప్రారంభమైనతర్వాత ఆయుధాలు పంపలేదని నొవోట్నీ ప్రకటన

కలకత్తా, జనవరి 12—చైనా, ఇండియా సరిహద్దు పోరాటం సమయంలో చెకొస్లావాకియా చైనాకు ఆయుధాలను సరఫరా చేసినదని లండన్ నుంచి వచ్చిన వార్త నిజం కాదని చెకొస్లావాకియా అధ్యక్షుడు శ్రీ ఆంటోనిన్ నొవోట్నీ నిన్న ఇక్కడ తెలియజేశారు

చెక్ ప్రెసిడెంట్ ఇండొనీసియా వెడుతూ డమ్‌డమ్ విమానాశ్రయంలో దిగారు. లండన్ నుంచి వెలువడిన ప్రకటనను తాను చదివానని అన్నారు. ఆయుధాలు కావాలని చైనా అడిగితే మీరేమి చేస్తారు అని అడుగగా పెకింగ్ అలా ఎందుకు అడుగుతుందని ఆయన ఎదురు ప్రశ్న వేశారు.

చైనా-ఇండియా సరిహద్దు పోరాటాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనాలని తాము వాంఛిస్తున్నామని, భారతీయులు - చైనీయులు ఇరువురూ తమ మిత్రులేనని శ్రీ నొవోట్నీ అన్నారు.

విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, చెకోస్లావాకియా - చైనాల మధ్య వాణిజ్య ఒప్పందం ఒకటి వున్నదని, ఇది ప్రతి ఏడూ పునఃపరిశీలించబడుతుందని చెప్పారు. చైనా ఒక వేళ ఏదయినా కోరినట్టయితే అది ఈ ఒప్పందంలోని షరతులకు లోబడే జరుగుతుందని ఆయన చెప్పారు.

క్యూబా విషయంలో రష్యా పై చైనా చేస్తున్న దుష్ప్రచారాన్ని గురించి మీ అభిప్రాయమేమిటని అడుగగా, క్యూబా సమస్యపై ప్రధాని కృశ్చెవ్ అవలంబించిన వైఖరిని తాము పూర్తిగా సమర్థిస్తున్నామని, అంతేకాకుండా సోవియట్ యూనియన్, అమెరికాల మధ్య కుదిరిన ఒప్పందం సమంజసమైనదని తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

తమది చిన్న దేశమైనప్పటికి ఇండియాకు సహాయం చేయాలని ఎంతో ఆతురత చెందుతున్నామని ఆయన అన్నారు

శ్రీ నొవోట్నీ జకర్తాకు బయల్దేరేముందు ప్రధాని కృశ్చెవ్‌ను కలుసుకొని వచ్చారు.

ఢిల్లీ చర్చలలో పాల్గొంటున్న ఘనా న్యాయ శాఖ మంత్రి శ్రీ ఒఫోరి-యాటా

రష్యా నావికుని రిమాండ్

ఢిల్లీ మేజిస్ట్రేట్ ఉత్తర్వు

న్యూఢిల్లీ, జనవరి 12— నవంబర్ 25 వ తేదీన సోవియెట్ నౌకనుంచి తప్పించుకున్న వి. ఎస్. తారసోవ్‌ను ఈ నెల 22 వ తేదీ వరకు కస్టడీలో వుంచాలని ఇక్కడి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎన్. ఎల్. శక్కర్ మొన్నరాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

విశాఖపట్నానికి వందమైళ్ల దూరంలో రష్యన్ నౌకనుంచి 700 రూపాయలను అపహరించాడనే నేరారోపణపై నవంబర్ 28 వ తేదీన ఒకఅమెరికా నౌకపై వుండగా తారసోవ్‌ను అరెస్టు చేశారు.

అయితే భారతదేశ సముద్ర జలాల కావల ఈ నేరం జరిగిందని ఆరోపించబడినందుని, దీనిని విచారించే హక్కు తమ కోర్టులకు లేదని. కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ అతనిని విడుదల చేశారు రష్యా రాయబార కార్యాలయం ఫిర్యాదు మేరకు ఢిల్లీ మేజిస్ట్రేట్ జారీచేసిన వారంట్‌ననుసరించి తారసోవ్‌ను తిరిగి అరెస్టుచేసి, ఢిల్లీకి తీసుకు వచ్చారు.

ఉపగ్రహాల ద్వారా వార్తాప్రసారం

జనీవా, జనవరి 12—ఉపగ్రహాలద్వారా వార్తా ప్రసారానికి సంబంధించిన విషయాలగురించి చర్చలు జరిపే నిమిత్త జనవరి 16 వ తేదీన జెనీవాలో 54 దేశాలకు చెందిన దాదాపు 400 మంది ప్రతినిధులు సమావేశం కానున్నారు

వారు రేడియో కమ్యూనికేషన్ అంతర్జాతీయ సంప్రతింపుల సంఘం పదవ విస్తృత సమావేశంలో పాల్గొంటారు ఈ సమావేశం ఇక్కడ నెలరోజులపాటు జరుగనున్నది.

ఇండియాలో పోలియో మందు ఉత్పత్తి

సలహాలకు డాక్టర్ సాబిన్ త్వరలో ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జనవరి 12—పోలియోమందు నిమిత్తం లివ్-వైరస్ వాక్సిన్‌ను అభివృద్ధి చేయడానికి అశేష కృషి చేసిన డాక్టర్ ఆల్బర్ సాబిన్ జనవరి 14 వ తేదీన ఇండియా రానున్నారు. ఆయన మనదేశంలో నాలుగు వారాలు పర్యటిస్తారు.

పోలియో టీకాల మందును ఉత్పత్తి చేయడంపై ఆయన భారత ప్రభుత్వానికి సలహాలు ఇస్తారు

డాక్టర్ సాబిన్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారుడుగా మన దేశంలో వుంటారు. ఈయన బొంబాయిలోని హాఫ్‌కిన్ సంస్థ, కొన్నూరులో పాస్టర్ సంస్థను, పూనాలోని వైరెస్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శిస్తారు.

డాక్టర్ సాబిన్ కనుగొన్న లివ్-వైరస్ పోలియో మందును ఉత్పత్తి చేసే నిమిత్తం పైవానిలో ఏదో ఒక పరిశోధనా సంస్థను ఎన్నిక చేసే ప్రతిపాదన కలదని తెలిపారు.

పెకింగ్‌కు "శాంతి యాత్ర"

వినోబాభావేతో సంప్రతింపులకు శ్రీ జయప్రకాశ్ పయనం

కలకత్తా, జనవరి 12—పెకింగ్‌కు "శాంతి యాత్ర" పంపడం విషయమై ఆచార్య వినోబాభావేతో సంప్రదించేందుకు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న రాత్రి ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్లారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ, ఈయాత్రలో చాలా సాధక బాధకాలను ఎదుర్కొనవలెనని కాగా ఈ యాత్ర ప్రారంభించడానికి కాల వ్యవధి అవసరమని పేర్కొన్నారు.

శాంతి యాత్రలో శ్రీయుతులు జయప్రకాశ్‌నారాయణ్, శంకర్‌రావుదేవ్, మున్నగు సర్వోదయ నాయకులు, విదేశాలలోని గాంధీవాదులు పాల్గొంటారని నిన్న ఇక్కడ వెలువడిన సర్వోదయ ప్రకటన తెలియజేస్తున్నది.

శాస్త్రీయ సమస్యలపై గోష్ఠి

మద్రాసు విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన నిర్వహణ

న్యూఢిల్లీ, జనవరి 12 — అమెరికా, యూరప్, జపాన్‌దేశాలకు చెందిన 60మంది ప్రముఖ శాస్త్రవేత్తలు ఈ నెల 14 వ తేదీ నుంచి మద్రాసులో జరుగబోవు పోషకపదార్థాలు, పత్రాలు మున్నగు శాస్త్రవిషయాలపై గోష్ఠిలో పాల్గొంటారు.

ఈ గోష్ఠిని మద్రాసు విశ్వవిద్యాలయం, భౌతిక శాస్త్రశాఖ ఏర్పాటు చేస్తున్నది. నాలుగురోజులపాటు జరుగు గోష్ఠికి నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ సర్ లారెన్స్ బ్రాగ్ అధ్యక్షత వహిస్తారు.

సింధునది ప్రాజెక్టుకు అమెరికా సహాయం

ప్రెసిడెంట్ కెనెడీతో పాక్ ప్రతినిధి చర్చలు

వాషింగ్టన్, జనవరి 12—సింధు నదీ జలాల ప్రాజెక్టుకు చెందిన పాకిస్తాన్ ప్రత్యేక ప్రతినిధి శ్రీ అమ్‌జద్ అలీ నిన్న ఇక్కడ ప్రెసిడెంట్ కెనెడీని కలుసుకొని 45 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

ఈ ప్రాజెక్టుకు విదేశీ సహాయం మరింతగా అవసరమని తాను ప్రెసిడెంట్‌కు తెలియజేసినట్టు ఆయన చెప్పారు.

ఈ సమస్య గురించి తాను పరిశీలించగలనని, కాని, వివిధ పరిశీలనలు జరిగిగే వరకు తాను ఎట్టి సమాధాన మివ్వజాలనని ప్రెసిడెంట్ కెనెడీ తనకు చెప్పినట్టు కూడా పాకిస్తాన్ ప్రతినిధి తెలిపారు.

సింధునది ప్రాజెక్టుతోపాటు కాశ్మీర్ వివాదాన్ని గురించి కూడా తాను ప్రెసిడెంట్ కెనెడీతో చర్చలు జరిపానని ఆయన అన్నారు.

కాశ్మీర్‌పై జరిగిన సంభాషణల వివరాలను తెలియజేయడానికి ఆయన నిరాకరించారు.

సింధునది ప్రాజెక్టుకు అమెరికానుంచి ఆదనపు సహాయం లభించడం కాశ్మీర్ వివాద పరిష్కారంపై ఆధారపడి వుంటుందా అని ప్రశ్నించగా, కాశ్మీర్ సమస్యకు సింధు నది ప్రాజెక్టుకు సంబంధం లేదని ఆయన తెలిపారు.

బియాస్ ఆనకట్ట నమూనా నిర్ణయం

త్వరలో అమెరికన్ నిపుణుని రాక

వాషింగ్టన్, జనవరి 12 — ప్రస్తుతం నిర్మాణం వున్న బియాస్ ఆనకట్ట నమూనాలోని కొన్ని భాగాలను రూపొందించడంలో ఇండియా ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం ఒక నిపుణుని పంపుతున్నట్టు అమెరికా అంతరంగిక వ్యవహారాలశాఖ నిన్న ప్రకటించింది.

ఈ నిపుణుని పేరు శ్రీ కార్ల్ జె. హాఫ్‌మన్ ఈయన బియాస్ ఆనకట్ట స్థలంవద్ద రెండు మూడు వారాలు వుంటారు.

ఇండియా ప్రభుత్వం ఇరిగేషన్, విద్యుత్శక్తి మంత్రిత్వశాఖ అభ్యర్థనపై ఈ నిపుణుని పంపుతున్నట్టు అమెరికా అంతరంగిక వ్యవహారాలశాఖ తన ప్రకటనలో తెలియజేసింది.

క్రీడాభిరామం

క్రికెట్ :

ఆస్ట్రేలియా జట్టుచే 5 వికెట్ల నష్టానికి 212 పరుగులు

సిడ్నీ, జనవరి 12—ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీలో నేడు ఆట ముగిసేవేళకు ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది.

ఆస్ట్రేలియా జట్టులో బాబ్‌సింప్సన్, హార్వేలు కలసి 155 నిముషాలలో 130 పరుగులు చేశారు.

సింప్సన్ 79 పరుగులు చేసి ఔట్ కాలేదు. ఆయన నేటి ఉదయం బౌల్‌చేసి ఇంగ్లండ్ వికెట్లను రెంటిని నష్టపరిచారు.

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో సింప్సన్ అయిదు వికెట్లను, డేవిడ్‌సన్ 4 వికెట్లను బెనాడ్ ఒకవికెట్‌ను నష్టపరిచారు.

స్కోరు: ఇంగ్లండ్ (మొదటి ఇన్నింగ్స్) ఫుల్లర్ 53, షెపర్డ్ 3, డెక్స్టర్ 32, కౌడ్రీ 85, బ్యారింగ్టన్ 32, పార్ఫిట్ 8, టిట్మస్ 32, ముర్రే, ట్రూమన్ 32, స్టాథమ్, కోల్డ్రెల్ 2, (నాటవుట్) ఎక్స్ట్రాలు 51 మొత్తం 279.

వికెట్ల పతనం: 1-4, 2-65, 3-132, 4-201, 5-203, 6-221, 7-221, 8-272 9-272.

ఆస్ట్రేలియ (మొదట ఇన్నింగ్స్) లారీ 88 సింప్సన్ 91, హార్వే 64, బూత్ 16 ఒనీల్ 3, షెపర్డ్ (నాటౌట్) 18, జార్మన్ (నాటౌట్) 0, ఎక్స్ట్రాలు 12 మొత్తం 212

279 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్

ఇంగ్లండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్ రెండవరోజు పోటీలో 279 పరుగులకు ఔట్ అయింది.

నిన్న ఆట ముగిసేసరికి ఇంగ్లండ్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 266 పరుగులు చేసింది

ట్రూమన్ నేడు 16 పరుగులు చేశారు. ఎనిమిదవ వికెట్ స్టాండ్‌లో టిట్మస్ 66 నిముషాలలో 51 పరుగులు చేశారు.

నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్

పోటీలు 14 వ తేదీకి వాయిదా

బెంగుళూరు, జనవరి 12—బెంగాల్, మైసూర్ జట్టుల మధ్య జరగవలసిన నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు నిన్న అర్ధరాత్రి వరకు భారీవర్షం కురియడంవల్ల తిరిగి జనవరి 14 వ తేదీకి వాయిదా పడినాయి.

అసలు ఈ పోటీలు జనవరి 9 వ తేదీన జరగవలసివుంది. ఆ పోటీలను 12 వ తేదీకి వాయిదా వేశారు.

వెల్‌కమ్ క్రికెట్ :

హైదరాబాద్ జట్టుపై ఏలూరు విజయం

విజయవాడ, జనవరి 12 — ఇక్కడ జరుగుతున్న వెల్‌కమ్ క్రికెట్ పోటీలలో నిన్న ఏలూరుకు చెందిన శ్రీరామా క్రికెట్ క్లబ్ ఒక వికెట్ తేడాతో హైదరాబాద్‌కు చెందిన న్యూఏజ్ కాలేజీజట్టును ఓడించింది.

మొదట బ్యాట్ చేసిన న్యూఏజ్ కాలేజి 151 పరుగులు చేసింది. ఇందులో నిస్సార్ 52 పరుగులు చేశారు.

తర్వాత శ్రీరామా క్రికెట్‌జట్టు బ్యాటింగ్ ప్రారంభించి తొమ్మిది వికెట్లకు 152 పరుగులు చేసింది.

స్కోర్: న్యూఏజ్ కాలేజి 151, నిస్సార్ 52, భావనారాయణ 33, సత్తార్ 25.

శ్రీరామా క్రికెట్ క్లబ్‌లో సుధీర్ 46 పరుగులు చేశారు. పంతులు 29 పరుగులు చేసి ఔట్ కాలేదు.

ఆదివారంనాడు తెనాలికి చెందిన కాస్మాపాలిటన్, విజయవాడకు చెందిన కంబైన్డ్ XI కు మధ్య పోటీ జరుగుతుంది.

విశ్వవిద్యాలయాల టెన్నిస్ :

స్త్రీల చాంపియన్‌షిప్ మైసూరు కైవసం

కాన్పూర్, జనవరి 12—అఖిల భారత అంతర్విశ్వవిద్యాలయ స్త్రీల టెన్నిస్ పోటీలలో మైసూరు జట్టు విజయం సాధించింది. ఈ పోటీలలో మైసూర్ గెలవడం ఇది మూడవ పర్యాయం.

మైసూరు జట్టు ఢిల్లీని 3-2 తేడాతో ఓడించింది.

పురుషుల పోటీలో ఉత్తర మండలం ఫైనల్స్‌లో ఢిల్లీ జట్టు అలహాబాద్ జట్టును 2-1 తేడాతో ఓడించింది.

ఢిల్లీ జట్టు దక్షిణ మండలం విజేతలతో ఫైనల్స్‌లో పోటీ చేస్తుంది.



ఫోన్ నెం. 297, 329 & 60. పోస్టుబాక్సు నెం 42. గ్రామ్స్: "గ్రీన్"

శ్రీ భాస్కర ఆటో మోబైల్స్ & జనరల్ ఏజన్సీస్

"శ్రీ రామదాస్ బిల్డింగ్సు" కాకినాడ.

ప్రకటన

మా కాతాదారులకున్నూ, ఆంధ్ర రైతాంగమునకున్నూ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా:

మా "జెటార్" డీశిలు ట్రాక్టర్లు వ్యాపారాభివృద్ధికి ఇంత వరకు మెస్సర్స్ ఫార్‌మాగ్ ఇండస్ట్రీస్, భీమవరం వారు వారికి తోచిన రీతిగా నేటివరకు మాకు సహాయపడినందుకు కృతజ్ఞత తెలియపరచుచున్నాము.

కాని ఈ రోజున కొన్ని అనివార్య పరిస్థితులవల్ల, మెస్సర్స్ ఫారమాగ్ ఇండస్ట్రీస్, భీమవరం వారితో పై అడ్రసువారు ది 1-1-1963 నుండి వ్యాపార సంబంధము లన్నిటినీ విరమించుకొన్నట్లుగా తెలియపరచుచు చింతిస్తూయున్నారు. కాబట్టి ఆ రోజునుండి మెస్సర్స్ ఫారమాగ్ ఇండస్ట్రీస్, భీమవరం వారితో మాకు ఎట్టి వ్యాపార సంబంధములు లేవని మా శ్రేయోభిలాషులు అందరు తెలిసికొన గోరుచున్నాము. ఇట్లు,

సేల్సు మేనేజరు.

SWASTIK

CLOSING 22-2-63 | K. C. Charities Fund | DRAWING 24-3-63

కె. సి. చారిటీస్ ఫండ్

50 % of the Profits will be Donated to Swami Vivekananda Centenary Committee, for Educational Purposes.

మొదటి ప్రైజు రు. 1,25,000 లు. ఇతర ప్రైజులు 792 గలవు

టిక్కెట్టు రు. 1-15, 6 టిక్కెట్లు రు 5 లు. 18 టిక్కెట్లు రు. 12 లు. 72 టిక్కెట్లు రు. 40 లు. 180 టిక్కెట్లు రు 95 లు 450 టిక్కెట్లు రు 225లు

BARABATI RAFFLE / బారాబతి రాఫిల్ — DRAWING 10-2-63

Prepaid Tickets Will be supplied up to 29-1-63.

మొదటి ప్రైజు రు. 1,10,000.. 840 ఇతర ప్రైజులు గలవు.

టిక్కెట్టు రు. 1-15. 18 టిక్కెట్లు రు. 12 లు. 72 టిక్కెట్లు రు 40 లు.

రిజిష్టర్డు పోస్టు ద్వారా టిక్కెట్లు కావలసినవారికి రు 0-60 న పై అదనము

Sannidhanam Venkateswarlu,

Congress Office Road, VIJAYAWADA-2 (A.P.)



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers (P) Ltd., Vijayawada-2.
Editor: Maria Venkateswara Rao.